



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 89 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 22 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


### ప్రజలు, దాతల సహకారంతో

## 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు



- తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు.. 22.64 లక్షల మందికి వైద్య సేవలు
- గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు
- రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి
- ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ & జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం

**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ &జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు.



అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



**కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం**

ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. 'అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు అనుకున్న విధంగానే నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను

మిగతా .. 2లో..

## జగన్‌కు చంద్రబాబు, పవన్, షర్మిల బర్త్‌డే విషెస్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "జగన్‌కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకర జీవితాన్ని భగవంతుడు ప్రసాదించాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. "జగన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖసంతోషాలు అందించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని పవన్ పోస్ట్ చేశారు. జగన్‌కు దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు షర్మిల పేర్కొన్నారు. జగన్‌కు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగన్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో, ప్రజాసేవలో కొనసాగాలన్నారు.

### మంగళగిరిలో క్రికెట్ పోటీలను

## ప్రారంభించిన నారా బ్రాహ్మణి



**తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** నారా లోకేశ్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో ఆదివారం మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ పోటీలను మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ప్రారంభించారు. తొలుత క్రీడా ప్రాంగణానికి చేరుకున్న ఆమెకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బ్రాహ్మణి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నారా లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా క్రికెట్

మిగతా .. 2లో..

## నన్ను దూషించడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది : కేసీఆర్

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించినట్లు భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు. తనను దూషించడం, చనిపోవాలని శాపాలు పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గ భేటీ తెలంగాణ భవన్‌లో ప్రారంభమైంది. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,



ఎమ్మెల్సీలు, కార్యవర్గసభ్యులతో కేసీఆర్ భేటీ అయ్యారు. "పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలైతే బీఆర్ఎస్ సత్తా తెలిసేది. పార్టీ గెలుపు కోసం

మిగతా .. 2లో..

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే.. నీటివాటాలపై చర్చిస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఇప్పటికైనా బయటకు రావడం చాలా సంతోషకరమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ చేసిన విమర్శలపై మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే నీటి వాటాల విషయంలో తెలంగాణ అన్యాయం జరిగిందని సీఎం అన్నారు. చెప్పిన అబద్ధాలు చెప్పకుండా.. అబద్ధాలనే పెట్టుబడిగా మాట్లాడారని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఎక్కువ జలదోపిడీ జరిగిందన్నారు. "811 టీఎంసీల నికర జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది కేసీఆరే. నీటి వాటాలపై సంతకం చేసి 3 జిల్లాలకు మరణ శాసనం రాశారు. కృష్ణా జలాల్లో 71శాతం వాటా కావాలని కొట్లాడుతున్నాం. ఏపీ జలదోపిడీకి దోహదం చేసింది కేసీఆరే. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కేసీఆర్ అడగలేదు. కృష్ణా, గోదావరి జలాల వాటాపై జనవరి 2 నుంచి అసెంబ్లీలో చర్చిద్దాం. కేసీఆర్, కేటీఆర్ ఆర్థిక ఉగ్రవాదులు. అసెంబ్లీ సమావేశాలకు రావాలని



మిగతా .. 2లో..

### ప్రజల హృదయాల్లో

## నిలిచిన వాజ్‌పేయీ

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీకి ప్రయోజనాలు
- తెలంగాణలోనూ అలాంటి ప్రభుత్వం వస్తుంది
- విశాఖలో వాజ్‌పేయీ విగ్రహావిష్కరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నిసార్లు నెగ్గామన్నది కాదు, ఎంత మంది హృదయాలు గెలుచుకున్నామన్నదే ముఖ్యమని.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ అలా కోట్ల మంది ప్రజల హృదయాల్లో మహానేతగా నిలిచిపోయారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. అటల్-మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా శనివారం విశాఖ బీచ్‌రోడ్డులో వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ 'డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీకి ఎన్నో ప్రయోజనాలు కలుగుతున్నాయి. ఏపీ అభివృద్ధిని చూసి తెలంగాణ ప్రజల్లోనూ ఆలోచన మొదలైంది. అక్కడ కూడా డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటవుతుంది. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడు. విశాఖ అభివృద్ధి చెందితే దేశమంతా ఫలాలు

మిగతా .. 2లో..

## దుబాయ్‌లో 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకావిష్కరణ

**విశ్వం వాయిస్ న్యూస్ :** దుబాయ్‌లో నిర్వహించిన తెలుగు వారి ఆత్మీయ సమావేశంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రాజకీయ కార్యదర్శి టి.డి. జనార్దన్, విక్రమ్ పూల రూపొందించిన 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకంతో పాటు దాని ఆడియో ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ అపూర్వమైన వ్యక్తిత్వాన్ని స్మరిస్తూ, 1984 నాటి కీలక రాజకీయ పరిణామాలను

మిగతా .. 2లో..



## రైల్వే ఛార్జీల పెంపు.. ఈనెల 26 నుంచి అమల్లోకి..



**విశ్వం వాయిస్ న్యూస్ :** టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వేశాఖ ప్రకటన చేసింది. ఇవి డిసెంబరు 26 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరుగుతున్న ఖర్చులను బ్యాలెన్స్ చేస్తూనే.. ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. తాజా మార్పుల ప్రకారం.. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీల కంటే తక్కువ దూరం ప్రయాణికులకు ఎలాంటి ఛార్జీలు పెంచలేదు. అంతకంటే ఎక్కువ దూరం వెళ్లే.. ఆర్డినరీ క్లాస్ రైలు టికెట్ ధర కిలోమీటరకు 1 పైసా చొప్పున పెంచింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ ఏసీ, నాన్-ఏసీ రైళ్లలో కిలోమీటరకు 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్-ఏసీ ట్రైన్‌లో 500 కి.మీ దూరం ప్రయాణించే వారు అదనంగా రూ.10 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 26 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో రైల్వేకు దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వేశాఖ అంచనా వేస్తోంది.

### అమరావతిలో కూటమి ప్రభుత్వంకి

## బిగ్ షాక్

### వైయస్ఆర్‌సీపీలో చేరిన టిడిపి నాయకులు



**పెదకూరపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** రెడ్ బుక్ పరిపాలనలో జరుగుతున్న అన్యాయలు, అరాచకాలకు విసుగు చెంది పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన అమరావతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ షమీముల్లా, షేక్ షారుఖ్, షేక్ జరీనా, షేక్ షాజాది,షేక్ మీరాబీలకు నంబూరు శంకరరావు వై యస్ ఆర్ సీపీ కండువా వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ అత్యధిక సీట్లతో అధికారం సాధించాం అనే అహంతో కూటమి ప్రభుత్వం రాష్టంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని ప్రజలందరూ గమనిస్తున్నారని మళ్ళీ జగనన్న ప్రజా సంక్షేమ పాలన త్వరలో వస్తుందని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ప్రభుత్వ పాలన చూసి కూటమి నాయకులే అసంతృప్తితో ఉన్నారని త్వరలో వైసీపీ కి క్యూ కడతారని తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

# 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

అందిస్తున్నాను. వైద్య సేవలు, విద్యా, మహిళా సాధికారతకు ఆలోచన చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు' అని భువనేశ్వరి అన్నారు.

**ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతం**

ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. 'మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన అవసరాలు తీర్చుతున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. ఇదంతా ప్రజలు సహకారం, దాతల సహకారంతోనే సాధ్యమైంది. ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందుకొస్తున్నారు. పేదల కోసం ట్రస్ట్ ఖర్చు చేస్తున్న నిధులకు దాతలు సహకారం అందిస్తున్నారు. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం' అని భువనేశ్వరి తెలిపారు.

**ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి**

వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. 'ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు' అని ఎమ్మెల్యే మిరియాల శిరిషా అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ...ఏజెన్సీలో ఉచిత వైద్య క్యాంప్ ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వరదల సమయంలో భువనేశ్వరి తల్లిలా మనల్ని ఆదుకున్నారని, మెడిసిన్, దుప్పట్లు, కూరగాయలు, నిత్యావసరాలు ట్రస్ట్ తరపున అందించారని తెలిపారు.

**మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలు**

వైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

### మంగళగిరిలో క్రికెట్ పోటీలను

# ప్రారంభించిన నారా బ్రాహ్మణి

టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు రూ.10 లక్షల విలువైన బహుమతులు అందజేస్తామని చెప్పారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సానా సతీష్, హీరో సిద్ధార్థ్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను దూషించడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది : కేసీఆర్

కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు. గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పుడు అహంకార వైఖరి ప్రదర్శించలేదు. కాంగ్రెస్ ఒక్క కొత్త పాలసీ కూడా తేలేదు. తీసుకొచ్చిన పాలసీ.. రియల్ ఎస్టేట్ కోసమే. రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గింది. ఒకప్పుడు యూరియా ఇంటికి, చేను వద్దకు వచ్చేది. ఇప్పుడు యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చింది" అని కేసీఆర్ విమర్శించారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తే.. నీటివాటాలపై చర్చిస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి

కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత బయటకు రావడాన్ని స్వాగతిస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**కుటుంబ సభ్యులతోనే కేసీఆర్‌కు ప్రమాదం..**

"గతంతో పాటు భవిష్యత్తు ప్రణాళికపై చర్చలో కేసీఆర్ పాల్గొనాలి. కేసీఆర్ వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిదిద్దుకుంటూ వస్తున్నాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే మీ పాలన, మా పాలనపై చర్చిద్దాం. చర్చిద్దామంటే కేసీఆర్ ముఖం చాటేస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావు కలిసి కేసీఆర్‌ను నిర్బంధించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై అనుమానాలుంటే నిజనిర్ధారణ కమిటీ వేస్తాం. ఆయన వయసుకు తగిన మాటలు మాట్లాడలేదు. కేసీఆర్ తమలపాకుతో కొడితే.. నేను తలుపు చెక్కతో కొట్టే రకం. ఇప్పుడు కూడా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరు. ఆయనకు బయటి వాళ్లతో ఎలాంటి ప్రమాదం లేదు.. కుటుంబ సభ్యులతోనే ప్రమాదం. పార్టీని ఆధీనంలోకి తీసుకునేందుకు కేటీఆర్, హరీశ్‌రావు పోటీ పడుతున్నారు. పార్టీని టేకోవర్ చేస్తే ఒక్కసారిగా హరీశ్‌రావుకు రూ.5వేల కోట్లు వస్తాయి. అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సూచన చేస్తున్నా.. సవాల్ చేయడం లేదు. సభకు వస్తే ఆయన గౌరవానికి ఎలాంటి భంగం ఉండదు.. నాది హామీ. ఎవరైనా భంగం కలిగిస్తే చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విన్నవిస్తా. బహిరంగ సభల కంటే అసెంబ్లీలోనే సమగ్రంగా చర్చిద్దాం. ప్రాజెక్టుల విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలతోనే ముందుకెళ్తున్నాం. సాంకేతిక నిపుణుల కమిటీ సలహాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయి" అని సీఎం అన్నారు.

### ప్రజల హృదయాల్లో

# నిలిచిన వాజ్‌పేయీ

అందుతాయి. అందుకే నాడు అటల్, నేడు మోదీ విశాఖ అభివృద్ధికి పెద్దపీట వేశారు. అటల్‌జీ విలువలతో రాజకీయం చేయొచ్చని చూపించారు. తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తాం. వాజ్‌పేయీ రవాణా, టెలికమ్యూనికేషన్ రంగాలపై తనదైన ముద్ర వేశారు. నాలుగు, ఆరు లేన్ల జాతీయ రహదారుల ఏర్పాటుతో దేశ ఆర్థికాభివృద్ధికి బాటలుపరిచారు' అని పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తోందన్నారు. నాడు వాజ్‌పేయీ, ప్రస్తుతం మోదీ స్టీల్ ప్లాంట్‌కు నిధులు మంజూరు చేశారన్నారు. అయినా ప్రైవేటీకరణ చేస్తున్నారని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. మంత్రి సత్యకుమార్, విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, గంటా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకావిష్కరణ

గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, పోరాట పటిమతో జీవితంలో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగాల్లో చేసిన కృషిని, ఆయన నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలను ప్రస్తావించారు. ఆంధ్రదేశానికి ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించిన అందరికి గుర్తుండిపోయేది ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. తెలుగునాట రాజకీయాల్లో ఎన్టీఆర్ ముందు ఎన్టీఆర్ తర్వాత అన్నట్టుగా పాలనా సాగిందని చెప్పారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని తాము ఎన్టీఆర్ సిద్ధాంతాలను, ఎన్టీఆర్ భావజాలాన్ని ముందుతరానికి, తర్వాత తరానికి తెలియజెప్పాలని ఉద్దేశ్యంతో కమిటీ ఏర్పాటు చేసామని అందరి సహకార సమన్వయంతో ఎన్టీఆర్ పై పలు పుస్తకాలు వెలువరిస్తున్నామని ప్రత్యేకంగా అన్న ఎన్టీఆర్ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశామని భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని, ఎన్టీఆర్ పేరుని అజరామరం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రవాసాంధ్ర వ్యాపారవేత్తలు పి.వి. రమణ మూర్తి, నల్లూరి శేషయ్య, రవి గుత్తా, శ్రీనివాసరావు నార్ల విజయవంతంగా నిర్వహించారు. అలాగే ఎన్ఆర్ఐ టీడీపీ - యూఏఈ కార్యవర్గానికి చెందిన అధ్యక్షులు విశ్వేశ్వరరావు మోతుకూరి, ఉపాధ్యక్షులు నిరంజన్ కాచర్ల, ప్రధాన కార్యదర్శి వాసు పోడిపి రెడ్డి, ట్రెజరర్ రాజా రవి కిరణ్ కోడి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ దారపనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూధన్ కల్లూరి, మోహన్ మురళి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

### 13 ఏళ్ల మైనర్ బాలికపై

# సామూహిక అత్యాచారం

### నలుగురు నిందితుల అరెస్టు



**విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసిన ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పలు సెక్షన్లతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో మంగళగిరి టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలో మైనర్ బాలికతో నిందితులు మాటలు కలిపి, AP39 UX 4295 నంబరు గల టీవీఎస్ కింగ్ ఆటోలో ఎక్కించుకొని వివిధ నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లారు. అక్కడ బాలికపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం బాలిక కేకలు వేయడంతో స్థానికులు స్పందించి ఆమెను రక్షించారు. బాధితురాలు ఇంటికి చేరుకున్న అనంతరం జరిగిన విషయాన్ని తల్లికి వివరించగా, ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో గుంటూరు జిల్లా ఎస్పీ వకూల్ జిందాల్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మురళీకృష్ణ సారథ్యంలో, మంగళగిరి టౌన్ సీఐ వీరాస్వామి పర్యవేక్షణలో ప్రత్యేక బ ందాన్ని ఏర్పాటు చేసి ఆదివారం మధ్యాహ్నం మంగళగిరి మండలం డాన్ బాస్కో స్కూల్ సమీపంలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

# పాక్ ఎయిర్‌లైన్స్‌కు ఎదురుదెబ్బ..

### కొనుగోలు రేసు నుంచి బిడ్డర్ నిష్క్రమణ

**విశ్వం వాయిస్ న్యూస్ :** పాక్ ప్రభుత్వ విమానయాన సంస్థ పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ ప్రైవేటీకరణ ప్రయత్నాలకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇందులో 75శాతం వాటా కొనుగోలుకు బిడ్డింగ్ వేసిన ఓ సంస్థ చివరి నిమిషంలో ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది. ఇందుకు సంబంధించి డెడ్‌లైన్ ముగుస్తున్న వేళ బిడ్డింగ్ నుంచి వైదొలుగుతున్నామని వెల్లడించినట్లు తెలిసింది. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎంచి పాకిస్థాన్ నిధులు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల అమలకు పాక్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను ప్రైవేటీకరణ చేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది.

ఎప్‌స్టీన్ కుంభకోణం.. ట్రంప్ ఫొటోతో సహా 16 ఫైళ్లు మాయం..!

దీన్ని కొనుగోలు చేసేందుకు నలుగురు బిడ్డర్లు ముందస్తు అర్హత సాధించగా.. ఫౌజీ ఫెర్టిలైజర్ కంపెనీ ఇందులో తొలిస్థానంలో నిలిచింది. ఇందుకు అవసరమైన నగదును డిపాజిట్ చేయాల్సిన గడువు ముగుస్తున్న సమయంలో ఈ ప్రక్రియ నుంచి వైదొలుగుతున్నట్లు ఫౌజీ ఫెర్టిలైజర్ పేర్కొంది. దీంతో మిగిలిన ముగ్గురు బిడ్డర్లు రేసులో ఉండగా.. డిసెంబర్ 23 నాటికి సీల్డ్ బిడ్లను సమర్పించాల్సి ఉంది.

# న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం అని సుప్రీమ్ కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. జ్యుడిషియల్ అకాడమీలో నిర్వహించిన "రాజ్యాంగ దృక్కోణం - జిల్లా న్యాయ వ్యవస్థ పాత్ర" (అప్ హొల్డింగ్ ద కానిస్టిట్యూషనల్ విజన్ - ద రోల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జూడీషియరీ) అనే సెమినార్ లో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దదని అన్నారు. అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉత్తమ లక్షణాలను కలిగి ఉందన్నారు. న్యాయ వ్యవస్థలో ప్రతి అంశంలో రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్థైర్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉత్తమ న్యాయం అందించడమే న్యాయ వ్యవస్థ ప్రధాన విధిగా గుర్తించాలని సూచించారు. సామాన్యునికి న్యాయం చేరువ కావడానికి న్యాయ వ్యవస్థ పనితీరు మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. న్యాయ స్థానంలో జరిగే విచారణ సామాన్యునికి సైతం అర్థం కావాలని, అప్పుడే న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ చట్టానికి, గౌరవానికి వారధిగా పనిచేయాలని అందుకు న్యాయ మూర్తులుగా విలువలు, బాధ్యతలు పాటించాలని, మంచి క్రమ శిక్షణ, న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్బోధించారు. పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయ మూర్తి తయారు కావాలని, రోజు రోజుకు పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడటం ఒకటే విధులలో భాగం కాదని, ప్రతి అంశాన్ని స్పృశించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత విధులు నిర్వహణతోపాటు పాత రికార్డులు చదవడం ద్వారాను అపారమైన అవగాహన కలుగుతుందని అన్నారు. తీర్పులు ఇవ్వడం ఒక్కటే న్యాయ వ్యవస్థ ప్రక్రియ కాదని, ఆ తీర్పులో నిబద్ధత ఉండాలన్నారు. తీర్పు ఇవ్వడంలో న్యాయమూర్తి ప్రవర్తన అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. రాజ్యాంగం సూచించిన మార్గదర్శకాలలో శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ నడవాలని, అది కేవలం న్యాయపరమైన డాక్యుమెంట్ మాత్రమే కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. ఇందులో జిల్లా న్యాయ వ్యవస్థకు సముచిత స్థానం ఉందని, ప్రతి వ్యక్తి మొదటగా జిల్లా న్యాయ వ్యవస్థ వద్దకు మాత్రమే వస్తారని అన్నారు.





అనేక తీర్పులు పౌరుల నమ్మకం, విశ్వాసం చూరగొన్నాయని న్యాయమూర్తి చెప్పారు. కేసుల విచారణ చాలా దశల్లో జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులు కాపాడాలని, సాంకేతికత ఎంత వచ్చినప్పటికీ న్యాయం అనేది మానవతా దృక్పథంపై ఆధారపడిందని అన్నారు. అత్యుత్తమ తీర్పులు (ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్) ఇవ్వడం ఒక్కటే పనితీరుకు నిదర్శనం కాదని, రోజువారి వ్యవహారాలను నిబద్ధతతో, పౌరుల నమ్మకం మేరకు పరిష్కరించడంలో ఉన్న సంతృప్తి గొప్పదని వివరించారు. ఇచ్చే తీర్పులు ప్రజలను ఆకర్షించక పోవచ్చని, కానీ ఒక వ్యక్తికి గొప్ప ఉపశమనం కలిగించవచ్చని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ న్యాయ మూర్తి ప్రశాంతత, నిగ్రహం, ఓపిక, స్థైర్యంతో వ్యవహరించాలని అప్పుడే నిజాయితీ, నిష్పక్షపాత తీర్పులు ఇవ్వగలరని అన్నారు. కొన్ని సమయాల్లో క్లిష్టతరమైన, అతివిశ్వాసంతో కూడిన సాక్ష్యాలు విచారణలో రావచ్చని తెలిపారు. తీర్పులు ఇవ్వడం అంటే వివాదాలను పరిష్కరించడం మాత్రమే కాదని.. న్యాయానికి ఒక మంచి రూపు ఇవ్వడమని అభిప్రాయపడ్డారు. మంచి తీర్పులు ఇచ్చుటకు ఏమి చేయాలో స్పష్టమైన ప్రణాళిక, అవగాహన ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనే ఆధరాబాధరా తీర్పులు ఇవ్వరాదని చెప్పారు. కనిపించేవి, కనిపించని అనేక కారకాలు ఉండే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో కష్టమైన వైఖరితో ఉండాలని చెప్పారు. రాజ్యాంగం ప్రతి వ్యక్తి నిజ జీవితంలో ప్రతిరోజు చేపట్టాల్సిన అంశాలను పొందుపరచడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అమలు చేసి వారి పాత్రలో కీలకం కావాలని అన్నారు. రాజ్యాంగం ప్రతిక్షణం మా ఒక మంచి మార్గదర్శిగా ఉండాలని, న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకారం చేసే రోజున చేసిన ప్రమాణం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. అన్నిటికంటే మనస్సాక్షి ఎంతో ముఖ్యమైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ పాట్రన్ ఆఫ్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థలోకే ముఖ్యమైనదని అన్నారు. జీవించే హక్కు కలిగి ఉండడం అంటే వ్యక్తి జీవించడం ఒకటే కాదని, మంచి జీవనాన్ని గడిపే హక్కు కలిగి ఉండటం అని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పనితీరులో ఏమాత్రం అశ్రద్ధ ఉన్న అధికరణ 14,15 ప్రకారం న్యాయాన్ని సక్రమంగా వెలువరించడం సాధ్యం కాదని అన్నారు. రాజీలేని న్యాయ వ్యవస్థను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. రాజ్యాంగాన్ని సక్రమంగా పరిరక్షించుకోవడమే రాజ్యాంగానికి ఇచ్చిన విలువ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి మరియు జ్యుడిషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి పౌర హక్కులు ఇచ్చిందన్నారు. వీటిని జిల్లా న్యాయ వ్యవస్థ పటిష్టంగా రక్షణ కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులు పై వచ్చే వివాదాలు చాలా మేరకు సున్నితమైనవని సరైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలోనే స్పష్టమైన విధానాన్ని అవలంబించడం ద్వారా కేసుల పరిష్కారంలో రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు చేయవచ్చని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, సౌభ్రాతృత్వం వంటి అంశాలను కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు, రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న న్యాయ అధికారులు పాల్గొన్నారు.

# వేగవంతమైన అభివృద్ధికి నిదర్శనం కూటమి ప్రభుత్వం

**రాజధానితో పోటీగా నగరాల అభివృద్ధికి కృషి - గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన అభివృద్ధిని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తుంది**
**మండపేటలో మంత్రి నారాయణ పర్యటన - పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి పి నారాయణ పేర్కొన్నారు. మండపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ మండపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును అభినందించారు. రాష్ట్ర రాజధాని అమరావతికి వేల కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్నామని చెప్పారు.అలాగే రాష్ట్రం లోని అన్ని నగరాలు, పట్టణాలను వేగంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు అభివృద్ధి గాలికి వదిలేసినట్లు ఆరోపించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పట్టణాల అభివృద్ధికి శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం తో పాటు ప్రతి ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ మండపేట అభివృద్ధి కి మరిన్ని నిధులు విడుదల చేయాలని కోరారు. పట్టణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన కు సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ నగర్ టిడ్కో రెండో విడత గృహ సముదాయాల ప్రారంభోత్సవ సభ లోమంత్రి నారాయణ ప్రసంగించారు. ఈ సభకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ లు హాజరయ్యారు. తొలుత విజయలక్ష్మి నగర్ లో 15 వ ఆర్థిక సంఘం నిధులు, బి పి ఎస్ 2019, ఎల్ ఆర్ ఎస్ 2020 నిధులు నిర్మాణం చేసిన రోడ్ లు, డ్రెయిన్లు, కల్వర్ట్ లు వీధి దీపాలు, పార్కులు అభివృద్ధి పనులను నారాయణ ప్రారంభించారు. సత్యశ్రీ రోడ్ వర్మీ కంపోస్ట్ లో చెత్త నుండి సంపద సృష్టించి కేంద్రం ఏంఆర్ఎఫ్ సెంటర్‌ను సందర్శించారు. మండపేట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. హ్యాపీ సండే కార్యక్రమం ప్రారంభించారు. రూ 68.50 లక్షలతో మున్సిపల్ కార్యాలయం ఆధునీకరణ, సోలార్ వ్యవస్థ ఏర్పాట్లు ను ఆయన ప్రారంభించారు. రూ.135.36 కోట్లతో నిర్మించిన ఎన్టిఆర్ నగర్‌లో అర్బన్ అందరికి ఇళ్ళు (ఏ హెచ్ పి) రెండో విడత నిర్మించిన గృహ సముదాయాలను ఆయన ప్రారంభించారు. రూ 18 లక్షలతో సుందరీకరణ లో భాగంగా కలువపువ్వు సెంటర్ వేగుళ్ళ వీర్రాజు విగ్రహం వద్ద, ఆలమూరు రోడ్ స్వాగత తోరణం వద్ద నిర్మించిన పాంటైన్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, టిడ్కో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు మహిళల నిరసన సెగ...



ఎన్నికల ముందు ఎమ్మెల్యే వేగుళ్ల ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా టిడ్కో రుణాల మాఫీ చేస్తా అన్న మాట మరిచారా అని టిడ్కో లబ్ధిదారులు నిరసన వ్యక్తపరిచారు. వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన రెండు నెలలకే మాఫీ చేస్తానన్నారు, అధికారం చేపట్టి రెండవ సంవత్సరం నడుస్తున్నప్పటికీ కూడా ఎందుకు మాఫీ చేయలేదని అడిగారు.మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ లబ్ధిదారులు ఎవరిని కలవకుండా, ఎటువంటి సమాధానం చెప్పకుండా అక్కడినుంచి వెళ్లిపోయారు

# రాజమండ్రిలో ఇండోర్ స్టేడియం నిర్మించాలి

**- 72వ అంతర్ జిల్లా కబడి మెన్స్ టోర్నమెంట్ సెలక్షన్స్ పోటీలు - 19 క్రీడల్లో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు**
**- కబాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు జెర్సీలు,అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం..**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 72వ అంతర్ జిల్లా కబడ్డీ మెన్స్ టోర్నమెంట్‌కు క్రీడాకారుల ఎంపిక చేసేందుకు సెలక్షన్స్ నిర్వహించారు. ఆదివారం ఎస్.కే.వీ.టి. డిగ్రీ కాలేజీలో నూతనంగా ఏర్పడిన తూర్పుగోదావరిజిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ సెలక్షన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా కబడి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ రవీంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఏర్పడి సంవత్సరకాలం అయ్యిందని అన్నారు. విద్యార్థులు క్రీడా ఉపాధ్యాయులపై భారం పడకూడదని సదుద్దేశంతో తూర్పుగోదావరి జిల్లా కబడి అసోసియేషన్ అన్నారు. 2019 నుంచి రాష్ట్రంలో క్రీడా అకాడమీలు ఆగిపోయాయని అన్నారు. వాటిని పునరుద్ధరించేందుకు విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు, తిరుపతి పట్టణాలలో 19 క్రీడల్లో అకాడమీ ఏర్పాటు చేస్తామని అన్నారు. 43 వేల స్కూళ్లకు 28,500 క్రీడా పరికరాలు



చేసినట్లు తెలిపారు. పాఠశాల పిటి మాస్టర్ సూచనలు మేరకు క్రీడా పరికరాలు ఇచ్చామని అన్నారు. జిల్లా క్రీడా పోటీలు,ఖే లో ఇండియా పోటీలు, జాతీయస్థాయి క్రీడ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు రూ 3 లక్షల రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ తరపున, శాప్ తరుపున అందిస్తున్నట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కబడి అసోసియేషన్ సెక్రటరీ బురిడీ త్రిమూర్తులు మాట్లాడుతూ 72వ అంతర్ జిల్లా కబడ్డీ మెన్స్ టోర్నమెంట్ ఈనెల 26 నుంచి 28 వ తేదీలలో ఒంగోలులోని పంచలింగం లో జరుగుతుందని అన్నారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొని క్రీడాకారులను రాజమండ్రి ఎస్‌కేవిటి కాలేజీలో జరిగిన 72వ అంతర్ జిల్లా కబడ్డీ మెన్స్ పోటీలకు తూర్పుగోదావరి జిల్లా నుంచి 22 మంది క్రీడాకారుల జట్టు ఎంపిక చేసినట్లు తెలిపారు. క్రీడాకారుల ప్రోత్సహించేందుకు తూర్పుగోదావరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు జెర్సీలు, ప్రయాణం ఛార్జీలు, భోజన వసతి తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. క్రీడాకారులు ప్రోత్సహించేందుకు రాజమండ్రిలో ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రనాథ్, సెక్రటరీ బురిడీ త్రిమూర్తులు, చైర్మన్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ వీర్రాజు, సీనియర్ కబడి క్రిడాకారులు ఎం.చంద్రశేఖర్, పి.డి.వి. శ్రీనివాస్, ఏ.మల్లికార్జునరావు, ఎస్. వీరబాబు, సునీత కుమార్, ఎస్.వి.సత్యనారాయణ, ఎడి.ప్రసాద్, ప్రకాష్, ధనలక్ష్మి, సువర్ణ, వీరబాబు, ఎం.శ్రీనివాస్, బి.చిన్ని, ఎస్. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పురుషోత్తపట్నం గ్రామంలో
# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బర్త్ డే వేడుకలు

**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపి, రెండేళ్ల కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు అండగా నిలిచి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా లెక్కచేయకుండా పేదల కోసం పెట్టినటువంటి సంక్షేమ పథకాల కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి ప్రజలకు సంక్షేమం ద్వారా వచ్చే ఆర్థిక నగదును డిబిటి ద్వారా నేరుగా ప్రజల ఖాతాలోకి చేర్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. అంతేకాకుండా స్వాతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఇప్పటివరకు మనం చూసినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 4 పోర్ట్ లను 10 ఫిషింగ్ హార్బర్లను తెచ్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే అని చెప్పి గర్వంగా చెప్తున్నాను. అంతేకాకుండా పదివేలకు పైగా సచివాలయాలు, 11 వేలకు పైగా రైతులకు ఆర్.బి.కె కేంద్రాలు 45 వేలకు పైగా ప్రభుత్వ స్కూళ్ల ఆధునికీకరణ ఇలాంటివి ఎన్నో గ్రామ వార్డు స్థాయిలో పాలనాపరంగా అభివృద్ధి చేసి చూపించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఈ సందరరేగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు, గుడిమల్ల నాగలక్ష్మి, కుందురు రామిరెడ్డి, భోగాల వీరారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, అన్నెం వంశీకృష్ణారెడ్డి, చందా చంద్రశేఖర్ రెడ్డి, బారెడ్డి నరేందర్ రెడ్డి సిలువేరు వీరభద్రయ్య, సిలివేరు శేఖర్, అన్నెం లక్ష్మి, ఆకుల సత్యనారాయణ, ప్రగ ళ్ళ రమేష్, సుబ్బమ్మ, ముహూర్తాల నాగమణి, కర్ణ లక్ష్మి, దామెర్ల శ్రీనివాస్, ఓరుగంటి రాజా, దామెర్ల బబ్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీఎంపీ డే సందర్భంగా హెల్మెట్ ర్యాలీ




**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 63వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ ఆధ్వర్యంలో మండపేట టౌన్ హాల్ నుండి రాజారత్న సెంటర్ మీదుగా అయ్యప్ప స్వామి గుడి వరకూ ప్రజలను అవగాహన కల్పిస్తూ హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని పీఎంపీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు,జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు లు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వీబీటీ రాజు మాట్లాడుతూ పీఎంపీ డే పురస్కరించుకుని మండపేట లో హెల్మెట్ ర్యాలీ ని ఏర్పాటు చేసిన మండల కమిటీ ని అభినందిస్తూ హెల్మెట్ ను వాడడం వల్ల మీరు ఒక్కరికే భద్రత కాదని మొత్తం కుటుంబానికే భద్రత అని అన్నారు.హెల్మెట్ మనం వాడడమే కాదు మీ గ్రామ ప్రాంత ప్రజలకు హెల్మెట్ ఆవశ్యకతను వివరించాలని, నేడు జరుగుతున్న ప్రమాదాలలో ఎక్కువ మరణాలు హెల్మెట్ వాడకపోవడం వల్లనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా కార్యదర్శి సూరంపూడి వీరభద్రరావు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పి దేవానందం, కోనసీమ జిల్లా కోశాధికారి కోశాధికారి మట్టా వీరబాబు,బళ్ళా వెంకటరమణ, ఇరవాడ రవికుమార్,వీకేరాజు, మేడిశెట్టి రామకృష్ణ,పున్నం రాములతో పాటు 80మంది సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్గీయ నందమూరి, బొడ్డులకు ఘనంగా నివాళులు

**మాతృమూర్తి ఆశీర్వాదాలు తీసుకున్న బొడ్డు వెంకట రమణ చౌదరి**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి రాజమహేంద్రవరం రుడా చైర్మన్ తెదేపా రాష్ట్ర కార్యదర్శి పదవులతో పాటు నూతనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షపదవి చేపట్టడంతో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బొడ్డుకు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పెదపూడి మండలం పెద్దాడ బొడ్డు స్వగ్రామంలో బొడ్డుకు పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనస్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ బొడ్డు భాస్కర రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి, బొడ్డు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బొడ్డు మాతృమూర్తి జగన్మోహిని ఆశీర్వాదాలు తీసుకొని, పాదాభివందనాలు చేశారు. ఈ సందరరేగా పలువురు బొడ్డు వెంకటరమణ చౌదరిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, బొడ్డు కుటుంబానికి గ్రామానికి మంచి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ సందరరేగా బొడ్డు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ జిల్లా అధ్యక్షపదవి అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను నిలబెట్టుకుంటూ, జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరి సహాయ సహకారాలతో అంకితభావంతో పనిచేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ జిందాబాద్, నారా లోకేష్ జిందాబాద్, బొడ్డు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా, మండల నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలను వంచించిన ఎన్డీఏ ప్రభుత్వం : జక్కంపూడి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఎన్నికలలో సూపర్ సిక్స్ పేరుతో అధికారం చేపట్టి, అనంతరం ప్రజలను తీవ్రంగా వంచించిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. ఆదివారం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వైకాపా శ్రేణులు జగనన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సీతానగరం, రాజానగరం మండలాల్లో పల్లకడియం, పాత తుంగపాడు తదితర ప్రాంతాల్లో నిర్వహించిన జగనన్న జన్మదిన వేడుకల్లో జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, సంబరాల్లో పాల్గొన్నారు. కోరుకొండ మండలంలోని కోరుకొండ,శ్రీరంగపట్నం, బూరుపూడి, గాడాల, నిడిగట్ల తదితర ప్రాంతాల్లో జగనన్న జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా రాజా మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను, తుంగలోకి తొక్కి ప్రజలను వంచించిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను కొద్ది మందికే పరిమితం చేసి, సాంకేతికత పేరుతో ఎందరికో మొండి చెయ్యి చూపించిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం, ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేస్తూ నిరుపేద వైద్య విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత, మరింత తేటతలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బత్తుల, బొడ్డు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అటల్ మోదీ సుపరిపాలన యాత్ర కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం రాజమహేంద్రవరంలో ఎన్డీఏ అతిరథ నాయకుల కోలహాల మధ్య మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి రాజమహేంద్రవరం విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజమహేంద్రవరం అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మర్యాద పూర్వకంగా కలిసి ఘనస్వాగతం పలికారు.

# ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** బాసవాగు గ్రామములో మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించి అందరికి స్వీట్స్ పంపిణి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గోసు ప్రశాంత్ (చింటు), వెంకటరమణ, ఆదినారాయణ, పిచయ్య, రామారావు, బిక్షాలు, అనిల్, చలమయ్య, అచ్చయ్య మరియు గ్రామస్తులు భారి సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ మర్మం శంకర్ ఆధ్వర్యంలో ...**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎటపాక మండలంలో అన్ని పంచాయతీలలో ఘనంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకొని అనంతరం ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ మర్మం శంకర్ ఆధ్వర్యంలో భద్రాచలంలో ఉన్నటువంటి 100 మంది యాచకులకు అన్నదానాన్ని వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, కాకాని సురేష్ తోట శశి కుమార్, ముత్తి బోయిన రాము, గోసుల అంజి, నెర్రి బోయిన సందీప్ కురినాల వెంకటేశ్వర్లు, దామెర్ల రేవతి, కురినాల విజయకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం పల్స్ పోలియో



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా లక్ష్మీపురం పి.హెచ్.సి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగినది. గ్రామములో ఉన్న 0-5 సం.ల పిల్లల అందరికి పోలియో చుక్కలు వెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి కృష్ణ, డాక్టర్ ప్రసన్న లక్ష్మి , శ్రీనివాస మూర్తి, తిరుపతి రావు, గ్రామ పెద్దలు రంబాల నాగేశ్వరరావు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎడిటర్ వాయిస్

## కొత్త ఏడాది కూటమి శుభవార్త

ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పంటి బిగువన సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. అందులో మేజర్ వాటా ఏది అంటే సామాజిక పెన్షన్లు అని కచ్చితంగా చెప్పాలి. తాజాగా పెన్షన్లు పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటను బట్టి చూస్తే ఏపీలో ఏటా దాదాపుగా 30 వేల కోట్ల రూపాయలకు పైగా దీని కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నారు. అంటే వచ్చే ఆదాయంలో ఇది అతి పెద్ద షేర్ గా ఉండే ఖర్చు అన్న మాట. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా నాలుగు వేల రూపాయలు పెన్షన్ లేదు, అలాగే కిడ్నీ రోజులు దివ్యాంగులకు ఇతర కేటగిరీలకు కలుపుకుని ఏకంగా గరిష్టంగా పదిహేను వేల రూపాయల దాకా ఈ పెన్షన్లు ప్రతీ నెలా ఇస్తున్నారు అంటే ఏపీకి ఉన్న ఆర్థిక పరిస్థితి చూసినపుడు గ్రేటెస్ట్ అని చెప్పాల్సి ఉంటుంది.

**లక్షలలో పెన్షన్లు :**

ఏపీలో పెన్షన్లు కూడా లక్షలలో ఇస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద 65 లక్షలకు పైగా లబ్ధిదారులకు ప్రతీ నెలా ఈ పెన్షన్లను అందిస్తోంది. వ ృద్ధులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, సాంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్‌జెండర్లు డప్పు కళాకారులు, అంగ వైకల్యం ఉన్న వ్యక్తులు. దీరెకాలిక మూత్రపిండ వ్యాధి తో బాధపడుతున్న వ్యక్తులు ఇలా అన్ని రకాల కేటగిరీలకు పెన్షన్లు అందుతున్నాయి. అయితే ఈ పెన్షన్ల కోసం ప్రతీ జిల్లా నుంచి కొత్తగా దరఖాస్తులు కూడా వస్తున్నాయి. అవి నిరంతరం సాగే ప్రక్రియగా ప్రభుత్వం కూడా చెబుతూ వస్తోంది.

**జిల్లాకు రెండు వందలు :**

అయితే 2026 లోకి ప్రవేశిస్తున్న నేపధ్యంలో కూటమి ప్రభుత్వం కొత్త వార్తను ఒక శుభవార్తను లబ్దిదారులకు వినిపిస్తోంది. మరిన్ని పెన్షన్లు ఏపీలో కొత్తగా ఇవ్వడానికి ప్రభుత్వం కీలకమైన నిర?యం తీసుకుంది. దాంతో ప్రతీ జిల్లాలో కనీసంగా రెండు వందల మందికి తగ్గకుండా మొత్తం 26 జిల్లాలలో 5200 మందికి పైగా లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడుతోంది అని చెబుతున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సమావేశంలో నిర?యం తీసుకోవడమే కాదు కలెక్టర్లకు ఆ దిశగా ఆదేశాలు జారీ చేశారు.

**గుర్తించాల్సిందే :**

ప్రభుత్వానికి వచ్చే దరఖాస్తులలో అర్హులు ఎవరు అన్నది జిల్లా స్థాయిలో ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు, అలాగే ఆయా జిల్లాల కలెక్టర్లు గుర్తించి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు అని అంటున్నారు. పెద్ద ఎత్తున పెన్షన్ల కోసం అయితే విన్నపాలు వస్తున్నాయని అంటున్నారు. అయితే వాటిలో అర్హత కలిగిన వారు ఉంటే కనుక వెంటనే పెన్షన్ ఇవ్వాల్సిందే అని ప్రభుత్వం సూచిస్తోంది. దీని వల్ల పెద్ద ఎత్తున లబ్ధిదారులకు న్యయం జరుగుతుందని అంటున్నారు. మొత్తానికి 2026 లో శుభవార్త గానే దీనిని చూస్తున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి

## గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన మంత్రి సుభాష్

### విద్యార్థులు ఒత్తిడిని జయించాలి : విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి మూలం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు కళాశాల ప్రాంగణంలో జరిగిన విద్యార్థుల గ్రీవెన్స్ సెల్‌కు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ విద్యా సంబంధిత సమస్యలు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ వసతులు, ఉద్యోగ అవకాశాలు, ఫీజు రియంబర్స్మెంట్, హాస్టల్లో త్రాగునీటి సమస్యలు, బస్సు సౌకర్యం తదితర అంశాలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి మూలాధారమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. అవసరమైన చోట విధానపరమైన మార్పులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల ఒత్తిడిని జయించి, అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యను ప్రోత్సహిస్తూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 123 మంది విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్కరు చదువుకు దూరం అవ్వకూడదనే ఉద్దేశంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ క ృషి చేస్తుందన్నారు. విద్యకు సంబంధించి ఏ సమస్య ఉన్న తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సీడాప్ ద్వారా ఉచిత వసతి భోజనం కల్పించి శిక్షణ ఇస్తామని జేడీఎం కిరణ్ మంత్రికు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అమలాపురం, కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట, ముమ్మిడివరం ప్రాంతాల వారు వినియోగించుకోవాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, విద్యాశాఖ అధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన మంత్రి సుభాష్‌కు విద్యార్థులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఛాంపియన్‌గా కోచ్ విటివి సుబ్బారావు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ ఫన్ టైమ్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 10వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో రాజమండ్రి గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీ క్రీడాకారుడు మరియు కోచ్ వి.టి.వి. సుబ్బారావు 50 ప్లస్ పురుషుల విభాగంలో ఛాంపియన్ గా నిలిచాడు. ఈ టోర్నమెంట్లో టాప్ సీడ్ గా పోటీలో పాల్గొన్న సుబ్బారావు ఛాంపియన్ నిలిచి వరుసగా రెండు సంవత్సరంలో టైటిల్ గెలిచిన ఘనత సాధించాడు. ఈ ఘనత సాధించిన సుబ్బారావును ఈస్ట్ గోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వి.భాస్కరరామ్, అధ్యక్షులు జెవివి అప్పారెడ్డి, కోశాధికారి కె.సత్యనారాయణ




(భీము), జయరాజ్, ఆసిఫ్ ఖాన్, సురపురెడ్డిప్రకాష్, లక్ష్మణరావు తదితరులు అభినందించారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### ఈనెల 22వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 22వ తేదీన సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీద్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మానవీయ ఆశ్రమంలో

## ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా రాజమహేంద్రవరం రూరల్ నామావరం సాటిలైట్ సిటీ గ్రామ వైస్సార్సీపీ కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుచ్చా గోవిందరెడ్డి,పుచ్చా ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వైస్సార్సీపీ మండల కార్యదర్శి కాకరపలి అప్పారావు, మాజీ సర్పంచ్ రనకాని రావణమ్మ, గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు బొమ్ము శ్రీను, ప్రార్ధన కార్యదర్శి రూంకాని రవికుమార్, మీగడ గంగాధర్, పగడం లక్ష్మనరావు, బల్ల శ్రీను, పోతురాజు,ముగ్గల చిన్న, కళ్లేపల్లి కరుణ, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులను ఆశ్రమం ప్రతినిధి తానేటి శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పి.జి.ఆర్.ఎస్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

### 'మీకోసం' వెబ్ సైట్‌లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. పి.జి.ఆర్.ఎస్‌లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్‌లోను సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాలలోను ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్‌లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట నియోజక వర్గం నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మరియు టిడిపి పార్టీ నాయకులు, వార్డు ప్రెసిడెంట్లు సెక్రటరీలు, పాల్గొన్నారు.

## జిల్లా టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గంధం పల్లంరాజు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అమలాపురానికి చెందిన గంధం పల్లంరాజు ను నియమిస్తూ పార్టీ అధినేత, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారిచేసిన సందర్భంగా ఘనంగా సత్కరించిన ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, హర్షం వ్యక్తం చేసిన అభిమానులు.

## జనవరి 4న జెడిఆర్‌ఎఫ్ జోనల్ కార్యాలయం ప్రారంభోత్సవం

### జేడీఆర్ఎఫ్ తూర్పు గోదావరి జిల్లా సమావేశం - నూతన సభ్యత్వాలకు స్వీకరణ - జిల్లా కమిటీలో పలువురికి స్థానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం ఉదయం స్థానిక ఆర్యాపురం రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జేడీఆర్ఎఫ్ తూర్పు గోదావరి జిల్లా మొదటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిలుగా జెడిఆర్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్, ఉభయ గోదావరి జిల్లాల కో ఆర్డినేటర్ గుత్తుల మురళి పాల్గొన్నారు. ముందుగా మేడా శ్రీనివాస్ తూర్పు గోదావరి జిల్లా కమిటీలోకి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా యార్లగడ్డ నరేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ సిర్రా చిట్టిబాబు, జిల్లా ప్రచార కార్యదర్శిగా గిరీష్ కుమార్ సభా ముఖంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 4న జెడిఆర్ఎఫ్ జోనల్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రతివక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని, అదే రోజు జేడీఆర్ ఎఫ్ సభ్యులకు ఐడి కార్డులు మంజూరు చేయును,ప్రతి జర్నలిస్తూ వారి సమస్యలను మా దృష్టికి తీసుకుని రావలెను అని,అక్రిడేషన్ విషయంలో చిన్న పత్రికలకు ఎం ప్యానెల్ లో లేకుండా వెసులు బాటు కల్పించాలని, జిల్లా సమావేశానికి ప్రతి ఒక్కరు విధిగా హాజరు కావాలని మాట్లాడారు. ఈ సమావేశంలో జేడీఆర్ ఎఫ్ జిల్లా నాయకులు టీవీ ఎస్ మూర్తి,తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు, జెడిఆర్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓడలరేవు గ్రామంలో అత్యంత ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

### కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసిన పినిపే శ్రీకాంత్, మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం సెంటర్‌లో ఆదివారం గ్రామ వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్, మాజీ ఎంపీ చింతా అనురాధ,కేక్ కట్ చేసి జగన్మోహనరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ ,ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమి, నాయకులు మల్లాడి ఉమామహేశ్వరరావు,మధుర చాణక్య, పెచ్చెట్టి నరసింహ రాజు, కేజీపీ సర్పంచ్ రాకప విజయలక్ష్మి, బెండముర్లంక సర్పంచ్ బర్రె సీతారత్నం, మధుర శేఖర్,పెచ్చెట్టి బాబ్జీ,చొల్లంగి రాధాకృష్ణ,పాలేపు లక్ష్మణ్, వాసర్ల శ్రీను, పరమట అయ్యప్ప, గాడి రాంబాబు,నల్లి ఏడుకొండలు, గుబ్బల రాధాక్రిష్ణ, పొన్నమండ యేసుబాబు, కోలా సహదేవరవు, మల్లాడి అర్జునరావు, నల్లి యేసు, వాకా నాగేశ్వరరావు, దండుప్రోలు రాంబాబు, తాతయ్య, పోతుల మురళి, మధుర మధుబాబు, పోతుల అశోక్, పెట్టా మాస్, నల్లి రమణ, భూపతి రమేష్, మధుర నాని, కడలి రామాంజనేయులు, దడాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో ఆముడా చైర్మన్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం నియోజకవర్గం వేత్స వారి అగ్రహారం మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు. ఈ కార్యక్రమంలో బొర్ర వెంకటేశ్వరావు, నల్లా చిట్టిబాబు, స్కూల్ హెడ్ మాస్టర్ కాశి గణ సత్యనారాయణ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రావులపాలెంలో సనాతన శంఖారావం

### ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల నేపథ్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో హిందూ సమాజాన్ని ఐక్యమత్యంగా నిలబెట్టే లక్ష్యంతో, సనాతన ధర్మ పరిరక్షణకు సంకల్పంగా నిర్వహించిన హిందూ సమ్మేళనం భక్తి, దేశభక్తి, సంస్కృతి మేళవించిన మహోత్సవంగా మారింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి, పట్టణ ప్రముఖులు, హిందూ బంధువులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా శ్రీసత్య గోపినాథ్ దాస్ ప్రభుజీ (ఇస్కాన్ - దక్షిణ భారతదేశ డివిజనల్ కౌన్సిల్) విచ్చేసి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత గోసేవ ప్రముఖులు ఓలేటి నారాయణకుమార్, మహిళా వక్తగా వనవాసీ కళ్యాణాశ్రమం రాష్ట్ర సభ్యురాలు, ఆంధ్ర రాష్ట్ర మహిళ సమన్వయ సంయోజకురాలు ఇరగవరపు పద్మావతి పాల్గొన్నారు.

**సనాతనానికి పునాది తల్లే**

ఇరగవరపు పద్మావతి తన ప్రసంగంలో మహిళల పాత్రను విశదీకరించారు. "పిల్లలకు మొదటి గురువు తల్లి. సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత తల్లులదే" అని పేర్కొన్నారు. చత్రపతి శివాజీ తల్లి జిజాబాయి జీవితాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, చిన్నతనం నుంచే దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలను నూరిపోసినప్పుడే సమాజం బలపడుతుందని వివరించారు. మహిళలు సంకల్పిస్తే అసాధ్యమనే మాటే ఉండదని చెప్పారు.

**సంఘబలం-సమాజ బలం**

ఓలేటి నారాయణకుమార్ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల భాగంగా దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో హిందూ సమ్మేళనాలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా రావులపాలెంలో ఈ సభ జరగడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాదు, ఆర్ఎస్ఎస్ పంచసూత్రాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారుదేశభక్తి, క్రమశిక్షణ, సంఘటిత శక్తి, సాంస్కృతిక జాతీయత, సామాజిక సమరసతలే బలమైన భారతానికి పునాదులని వివరించారు. శ్రీసత్య గోపినాథ్ దాస్ ప్రభుజీ మాట్లాడుతూ, "కులాలు, ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా మనమంతా హిందువులం అనే భావనతో జీవించినప్పుడే ధర్మ పరిరక్షణ సాధ్యం" అన్నారు. దేవాలయాల సంరక్షణ, ధర్మ పరిరక్షణ కోసం హిందువులంతా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. భగవద్గీతను ఒక మతగ్రంథంగా మాత్రమే కాకుండా, విలువలతో కూడిన జీవన విజ్ఞానంగా చూడాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గీతకు ఉన్న గౌరవాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి హిందువు తన జీవితంలో కనీసం ఒక్కసారైనా గీత చదవాలని హితవు పలికారు.

**ఐదువేల మందితో సాంస్కృతిక సందడి**

ఈ కార్యక్రమానికి పోతంశెట్టి కనికిరెడ్డి (చాంబర్ ఆఫ్ కామర్స్) అధ్యక్షత వహించారు. రావులపాలెం పరిసర ప్రాంతాల హిందూ దేవాలయాల నిర్వాహకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందూ బంధువుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు సుమారు 5,000 మంది హిందూ బంధువులు, మహిళలు, చిన్నారులు హాజరయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి-దేశభక్తి నినాదాలతో మార్మోగిన ఈ హిందూ సమ్మేళనం రావులపాలెంలో సనాతన చైతన్యాన్ని మరింత ఉజ్జ్వలంగా వెలిగించింది.

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

## రక్తదానం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మరియు కొత్తపేట గ్రామంలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రతిభావంతుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి, వారికి దుప్పట్లు మరియు విందు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం మరియు రైతులకు యూరియా, కేక్ కటింగ్ మరియు పిల్లలకు ఉయ్యాలల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రవణం రాంబాబు జన్మదిన వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్ సివి రామన్ స్కూల్ వ్యవస్థాపకులు రవణం రాంబాబు జన్మదిన సందర్భగా అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుధా గణపతి ఈదరపల్లి గ్రామ యువకులు మల్లవరపు ప్రసాద్ కురచ గోవిందు కె.బుజ్జి దున్నాల బాబి స్కూల్ డైరెక్టర్ ఆర్.వేణుగోపాలరావు కరస్పాండెంట్ ఆర్.సత్యకుమార్ హెచ్ఎం జి.రాజా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి వారి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

# ఏపీ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్‌కు ఘన సత్కారం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన దేశంశెట్టి లక్ష్మీనారాయణని ఆదివారం ది.అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్, సలహాదారులు చింతలపూడి సత్తిబాబు, గోల్డ్ మార్కెట్ అధ్యక్షులు ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ యర్రంశెట్టి నారాయణమూర్తి, మేడిచర్ల త్రిమూర్తులు, రాయుడు నాని, మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ వర్రే బాబి, పెద్దిరెడ్డి రాంబాబు, అనుపోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌గా నియామకం పొందిన ఆంధ్రప్రదేశ్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ కార్పొరేషన్లో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, బిజెపి సీనియర్ నాయకులు మోకా సుబ్బారావు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో

# జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం లో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ స్వగృహం నందు వైస్సార్సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ చింతా అనురాధతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం వృద్ధులకు మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ నా తరుపున నా అభిమానులు తరుపున జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. పేదవాడు ముఖంలో చిరునవ్వు ఉండాలంటే మళ్లీ జగన్ ప్రభుత్వం రావాలని బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రాఫ్ రోజురోజుకి తగ్గుతుందని, 2029లో మళ్ళీ జగన్ సీఎం అవ్వడం ఖాయమని, మళ్ళీ జగన్‌ను సీఎం చేయడానికి మరింత రెట్టింపుతో పని చేస్తామని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ తెలిపారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

## పోలియో మహమ్మారిని తరిమికొడదాం.. : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పిలుపు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రామచంద్రపురంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, సమయానికి పోలియో చుక్కలు, టీకాలు వేయించడం ద్వారా పూర్తిగా నివారించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో 38,267 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను దగ్గరలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా వేయించాలని కోరారు. అలాగే 22,23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు సమన్వ యంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మంత్రి సూచించారు. పోలియో రహిత రాష్ట్రం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిద్దామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలక్ష్మి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, డాక్టర్ సుధీర్, కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా పావని, గొల్లపల్లి కృష్ణ, బిక్కి రవీంద్ర, అల్లం శ్రీనివాస్, సంపత్ సత్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో పలు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

## 70కి పైగా కేసుల్లో నిందితుడు పాల్గొన్నట్టు పోలీసులు వెల్లడి

## అనుమానితులుగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి : జిల్లా ఎస్పి రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లాలో జరిగిన పలు చోరీ కేసుల వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న గృహదోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఒంటరి మహిళ ఇంట్లో బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి సుమారు రూ.25 లక్షల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. చల్లావారి వీధి, భూపయ్య అగ్రహారం, అమలాపురం నివాసి టాటా ఉషా రమణి (58) గత మే నెలలో కుమార్తెల వద్దకు హైదరాబాద్ వెళ్లగా, ఆమె ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఇరుగు పొరుగు వారు తెలియజేశారు. ఇంటిని పరిశీలించగా బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించబడినట్లు గుర్తించారు. ఈ మేరకు అమలాపురం టౌన్ పీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు కొంకాపల్లి గ్రామానికి చెందిన పతివాడ లోవరాజు (31)ను అమలాపురం చిందాడగరువు బైపాస్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు. రాత్రివేళ ఇళ్ల తాళాలు, గేట్లు, ఇనుప సేఫ్‌లను ఇనుప రాడ్, స్క్రూడ్రైవర్‌తో పగలకొట్టి దోపిడీ చేయడమే నిందితుడి నేర విధానమని పోలీసులు వెల్లడించారు. అతడు గతంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 70కి పైగా దొంగతనం కేసుల్లో పాల్గొన్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఒక బైక్‌తో పాటు 185 గ్రాముల బంగారు ఆభరణాలు, 1750 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.25 లక్షలుగా అంచనా వేశారు. ఇదే సందర్భంగా ఆత్రేయపురం పీఎస్ పరిధిలో జరిగిన స్నాచింగ్ కేసులో కాపూరు మూర్తి (24)ను భీమవరం వద్ద అరెస్ట్ చేసి, రూ.6 లక్షల విలువైన 49.8 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులను అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో సీసీఎస్ అమలాపురం బృందం సమన్వయంతో ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దర్యాప్తులో ఇన్‌స్పెక్టర్ గజేంద్ర కుమార్, ఎస్ఐ ఎ. పరదేశి, ఏఎస్ఐ ఎ.బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్‌లు రాజు, రమణ, కానిస్టేబుల్‌లు శ్రీను, సాయి, బి.ప్రసాద్, జి.ప్రసాద్, హరి, సుభాకర్, అర్జున్ లను ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. : కలెక్టర్ మహేష్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నవజాత శిశుఆరోగ్యభద్రత, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రక్షణ కవచంగా పోలియో చుక్కల మందు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తల్లిదండ్రులకు పిలుపుని చ్చారు. ఆదివారం స్థానిక పట్టణ పరిధిలోని ఈ. డబ్ల్యూ. ఎస్ కాలనీ నందు ఆయుష్మాన్ ఆరోగ్య మం దిర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నా రులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం పోలియో కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని వాటిని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా తల్లిదండ్రులను ఆయన కోరారు. పోలియో వంటి మహమ్మారి వ్యాధి తమ పిల్లలకు సంక్రమించకుండా ఉండేందుకు ఎంతో ఖరీదైన వ్యాక్సిన్ ఉచితంగా పిల్లలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పిల్లల పాలిట వరంగా మారిందన్నారు నవజాత శిశువుల వైద్య రక్షణకు ప్రత్యేక సహాయ సహకారాలను అందిస్తు న్నామని వాటిని తల్లిదం డ్రులు సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు. నవజాత శిశువుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వం తీసుకుందని దీనిలో భాగంగా భవిష్య త్తులో ఎటువంటి అంటూ వ్యాధులు సంక్రమించ కుండా ఉండేవిధంగా వాక్సినేషన్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు ఇస్తున్నామన్నారు. చిన్న పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోక పోతే పిల్లలకు పోలియో వైరస్ సోకే ప్రమాదం ఉంటుందన్నారు ఈ వైరస్ ముఖ్యంగా నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని. దీనివల్ల శాశ్వత పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఒక్కోసారి ఈ వైరస్ శ్వాస కోశ కండరాలపై ప్రభావం చూపి ప్రాణాపాయానికి కూడ దారితీయ వచ్చన్నారు అందుకే పోలియో టీకా ఒక రక్షణ కవచం లాంటిదని, ఈ టీకా ద్వారా పిల్లల భవిష్యత్తును మనం కాపాడిన వారమవుతామన్నారు. నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు అవసరమనే అంశంపై తల్లిదండ్రులకు అవగాహన పెంచి పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సమిష్టిగా ముం దుకు సాగాలన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించక పోతే శాశ్వతమైన అంగవై కల్యం పోలియో వల్ల చేతులు, కాళ్లు శాశ్వతంగా పనిచేయక జీవితాంతం ఇబ్బందులు కలిగిస్తుందన్నారు. పోలియో బారిన పడిన పిల్లలు చదువు, ఆటలు, శారీరక అభివ ృద్ధి లో వెనుకబడి పోతారన్నా రు. జీవితాంతం వైద్య సమస్యలు పోలియో వచ్చిన తర్వాత పూర్తి చికిత్స లేదనీ జీవితాంతం మందులు, ఫిజియోథెరపీ అవసరం కావచ్చునన్నారు.

### కుటుంబంపై ఆర్థిక భారం

దీరకాల చికిత్సలు, సంరక్షణ వల్ల కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు పెరుగుతాయన్నారు. సమాజానికి ముప్పు ఒక చిన్నారి చుక్కలు వేయించకపోతే, ఇతర పిల్లలకు కూడా వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుంది. పోలియోకు మందు లేదు నివారణే మార్గం, నివారణకు మార్గం పల్స్ పోలియో రెండు చుక్కలు జీవితాంతం రక్షణ అన్నారు ఒక్కో పిల్లవాడికి కాకుండా సమాజం అంతటికి రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్య వంతమైన నేటి పిల్లలే భావి భారత పౌరులుగా నిలు స్తారన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ దివాకర్ ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం అందరి బాధ్యత : ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం అందరి బాధ్యత అని పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆదివారం అంబాజీపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదేళ్లలోపు ఉన్న ప్రతి పిల్లవాడికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# అవిడిలో జగన్ జన్మదిన వేడుకలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలు కొత్తపేట మండలం అవిడి మెయిన్ రోడ్డు సెంటర్లో ఆదివారం వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. అవిడి గ్రామ వైసిపి అధ్యక్షులు యడ్ల నరేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి చంటి, ఉప సర్పంచ్ పల్లి దిలీప్, సొసైటీ మాజీ అధ్యక్షులు నామాడి రాజరత్నం, నేతల రామ్మోహన్, పరమట చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్స్‌కి కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ వీరబాబు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని రౌడీ షీటర్లకు అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇస్తున్న అమలాపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్లకు పిలిపించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరోధించడం. రౌడీ షీటర్లు పాత నేర చరిత్రను విడిచిపెట్టి, మంచి జీవనం గడిపేలా వారికి మార్గనిర్దేశం చేయడం. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించడం. నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని ఎంచుకోవాలని వారికి సూచించడం. ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి అసాంఘీక శక్తులు, రౌడీయిజం, గూండాయిజంలకు తావు లేకుండా చూస్తాము. నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము. ఈ కౌన్సిలింగ్ ద్వారా వారు తమ ప్రవర్తనను మార్చుకుంటారని ఆశిస్తున్నాము," అని తెలిపారు.

## ఫోటోగ్రాఫర్ మిత్రుడికికు ఆర్థిక సహాయం అందించిన

# అమ్మ సీతమ్మ సేవా సమితి



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం చెందిన ప్రతాప్ అను ఫోటోగ్రాఫర్‌కి అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో జాయిన్ అయినా వ్యక్తికి అమ్మ సీతమ్మ సేవా సంస్థ వారు 10200 ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థసభ్యులు ఫోటోగ్రాఫర్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆకుల బుచ్చయ్య , కొర్లపాటి తంబయ్య కుటుంబాలకు

# ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పరామర్శ



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం అంబాజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఆకుల బుచ్చయ్య, కొర్లపాటి తంబయ్య నాయుడు కుటుంబ సభ్యులను పి.గన్నవరం నియోజవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే, కష్టసమయంలో తమ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ మార్పిడి కోసం బాధపడుతున్న యువకుడికి

# యువ శెట్టి బలిజ సేవా సంస్థ ఆర్థిక సాయం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, బిల్లకుర్రు శివారు శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దూనబోయిన వెంకటేశ్వరావు (35) రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోవడంతో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వరావు ప్రాణాలు నిలవాలంటే అత్యవసరంగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉందని, అందుకు సుమారు రూ.18 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. చేతిలో చిల్లిగవ్వ లేక, భారీ చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సేవా సంస్థ మానవతా దృక్పథంతో స్పందించి, వెంకటేశ్వరావు కుటుంబానికిరూ.20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ సందర్భగా యువ శెట్టి బలిజ సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ, మిగిలిన చికిత్స ఖర్చుల కోసం సమాజంలోని దాతలు ముందుకు వచ్చి ఆపన్నహస్తం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ముషిని వెంకట రమణ, సెక్రెటరీ దంగేటి సాయి, బొక్కా ప్రసాద్, శీలం కొండబాబు, కడలి పార్థసారథి, మామిడి శెట్టి బాలాజీ, జోగి మురళీ, కముజు తాతాజీ, కముజు వర ప్రసాద్, కముజు శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి శ్రీరామ్,కుడుపూడి నాగ, జోగి గని రాజు, చిట్టూరి గణేష్, చోడే రమేష్, చోడే వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి విగ్రహావిష్కరణ






**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** అటల్- మోదీ సుపరి పాలన యాత్రలో భాగంగా ఆదివారం కాకినాడలోని మూడు లైట్ల జంక్షన్ కొళాయి చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ విగ్రహాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వాజపేయి చిత్ర ప్రదర్శన విశేషాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై పలువురు నేతలు వాజపేయి జీవిత ఘట్టాలను వివరించారు. దేశ అభివృద్ధికి వాజపేయి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆదివారం ఉదయం అన్నవరం నుండి రోడ్డు మార్గాన వచ్చిన మంత్రి సత్య కుమార్‌కు జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వర ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం సర్పవరం జంక్షన్ నుండి నాగమల్లి తోట జంక్షన్, భానుగుడి, టూ టౌన్ మీదుగా కులాయి చెరువు రాజా ట్యాంక్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సత్య కుమార్, మాధవ్ మాట్లాడుతూ సుమారు 45 ఏళ్ల క్రితం బిజెపి ఏర్పడిందని నా ఏర్పాట్లు వాజ్పేయి కీలక పాత్ర పోషించారు అన్నారు ఆయన ప్రధానిగా ఉన్న హయాంలో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రారంభం చేశారని చెప్పారు. రోడ్లు అభివ ృద్ధి, ఫోక్రాన్ అణు పరీక్షలు నిర్వహించారని వారు చెప్పారు. ఈ సమావేశానికి వందలాదిగా నాయకులు బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కరి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర పౌర సరఫరా చైర్మన్ తోట సుధీర్, కాకినాడ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం వెంకటేశ్వర రావు (నానాజీ), నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రూ), వరుపుల సత్య ప్రభ, టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), తదితరులు గతంలో భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి సుపరిపాలన, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇలా పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి కోటపై నాయకులంతా సహకరిస్తామని చెప్పారు. జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య, పైడా కృష్ణమోహన్, వేటుకూరు సూర్యనారాయణ రాజు, తుమ్మల పద్మజ, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, గోడి సత్యవతి, యార్లగడ్డ రామ్ కుమార్, కుండల సాయికుమార్, పైడా భవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరం మండలంలో పల్స్ పోలియో విజయవంతం

**5,748 చిన్నారులకు చుక్కల మందు లక్ష్యం - వీరిలో 5,461 పిల్లలకు మందు పంపిణీ పూర్తి**
**98.03 శాతంతో విజయవంతమైన కార్యక్రమం - వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది కృషి అభినందనీయం**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. కార్యక్రమం ముగిసిన సాయంత్రం 6 గంటల సమయానికి మండలం మొత్తం మీద 97.08 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఈ కేంద్రాలను నిర్వహించాల్సి ఉండగా మొత్తం కార్యమ వివరాలు అన్నింటిని అంతర్జాల అనువర్తనంలో నమోదు చేసే ప్రక్రియ ఈ ఏడాది కొత్తగా ప్రవేశ పెట్టడంతో 6 గంటల వరకు విధులను నిర్వహించారు. మండల కేంద్రం శంఖవరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మధ్య వీధి రామాలయం, బస్టాండ్‌లోని పల్స్ పోలియో చుక్కల మందు కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజబాబు, శంఖవరం సర్పంచ్ బందిలి గన్నియ్యమ్మ, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్ ప్రారంభించారు. మరికొన్ని చోట్ల శంఖవరం వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, మోహన్ సాయిరెడ్డి ప్రారంభిం చారు. పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య శిబిరాలను వైద్యులు పోల్సపల్లి సందీప్ కుమార్, ఏలూరి సౌమ్యశ్రీ ప్రారంభించారు. మండలం మొత్తం మీద ఈ రెండు ఆస్పత్రుల పరిధిలోని 14 పంచాయతీల్లోని 5 ఏళ్ల వయస్సు లోపున ఉన్న మొత్తం 5,698 మంది చిన్నారులకు చుక్కల మందు లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. శంఖవరం ఆస్పత్రి పరిధిలోని మూడు రూట్లలోని 4,398 మంది చిన్నారులకు 29 పల్స్ పోలియో చుక్కలు మందు కేంద్రాలను, అలాగే పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేళంగి, పెదమల్లాపురం, గౌరంపేట, గొంధి కొత్తపల్లి, సంత పైడిపాల, గుమ్మరేగుల, రాఘవపట్నం గిరిజన పంచాయతీల్లోని మూడు రూట్లలోని 1,350 చిన్నారులకు 37 పల్స్ పోలియో చుక్కలు ముందు కేంద్రాలనూ ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను రూట్ సూపర్ వైజర్లు పర్యవేక్షించారు. ఆపై నలుగురు వైద్యులూ ఆయా గ్రామాల్లో పర్యటించి కేంద్రాల్లో సిబ్బంది పని తీరును తనిఖీ చేశారు. ఎక్కడికక్కడ తగు సూచనలూ, సలహాలను ఇచ్చారు. ఈ మొదటి రోజున కేంద్రాలకు వచ్చి చుక్కల మందును వేసుకోని పిల్లలకు మిగతా రెండు రోజుల ఇంటింటి ప్రత్యేక సర్వేలో చుక్కల మందును వేస్తామని వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, పోల్సపల్లి సందీప్ కుమార్ ప్రకటించారు. వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది చాలని చాలా చోట్ల వాలంటీర్ల సేవలను వినియోగించు కున్నారు. మండలంలోని శంఖవరం, పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 0–5 వయసు పిల్లలు మొత్తం 5,698 మందికి చుక్కల మందు వేసేందుకు మొత్తం 66 పల్స్ పోలియో చుక్కల మందు కేంద్రాలను ఏర్పాటు చేసాం. వీరిలో మొదటి రోజు ఆదివారం మొత్తం 5,461 పిల్లలకు చుక్కల మందును వేసాం. వీరందరూ ఆరోగ్యంగా ఉన్నారు. ఎలాంటి దుష్ప్రభావాలూ కనిపించ లేదు. 98.03 శాతం పూర్తి చేసాం. మిగిలిన 237 పిల్లలకు సోమవారం, మంగళవారం ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటా సర్వే చేసి చుక్కల మందును వేస్తామని డాక్టర్ శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన వైయస్సార్సీపి నేతలు - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, నాయకులు కార్యకర్తలు**



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాలా త్రిపుర సుందరి ఆలయం సమీపంలోని వైఎస్ఆర్‌సిపి కాకినాడ సిటీ కార్యాలయంలో పార్టీ కోఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు కేక్ కట్ స్వీట్లు పంచారు. అనంతరం జగన్నాధపురం పార్టీ కార్యాలయంలో పేదలకు పండ్లు,చీరలు పంపిణీ చేశారు. అలాగే మహర్షి సాంబమూర్తి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్న సమారాధన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిరంతరం పోరాడుతోన్న జగన్మోహన్ రెడ్డికి ప్రతి కార్యకర్త తోడుగా నిలవాలన్నారు. నిరంతరం ప్రజల కోసమే పోరాడిన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడుగా జగన్మోహన్ రెడ్డికి ఎంతో ప్రజాదరణ ఉందని, వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆయన సీఎంగా ఘన విజయం ఘన విజయం సాధించి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తారన్నారు. జగన్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేమున్నామన్న భరోసా ఇవ్వాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, జిల్లా యువత అధ్యక్షుడు రాగిరెడ్డి బన్నీ, సిటీ యువత అధ్యక్షుడు రోకళ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు అల్లి రాజబాబు, సిటీ బీసీ సెల్ అధ్యక్షుడు వాసిపల్లి కృష్ణ, సిటీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకట లక్ష్మి మాజీ కార్పొరేటర్లు సంగని నందం, జేడీ పవన్, బొర్రా రమణ, నల్లబిల్లి సుజాత, కిషోర్, పాలక సూర్యకిమారి, పినపోతు సత్తిబాబు, పేర్ల జోగ రావు, కంపరా బాబీ, వాసిరెడ్డి రాంబాబు, మీసాల ఉదయ్, అబ్దుల్ బసిరుద్దీన్, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పలుగున్నారు.

# ఘనంగా నాల్గవ రజక ఆకాంక్ష సభ




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం డి.ఎల్.ఎఫ్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించిన నాలుగవ రజక ఆకాంక్ష సభ – ప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను రేపింది పెద్ద సంఖ్యలో రజక సంఘ సభ్యులు, బీసీ వర్గాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై సభను ఉత్సాహభరితంగా మలిచారు. ఈ సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం తన ప్రసంగంతో సభలోని వారిని ఉర్రూతలూగించారు. "మనం బలహీన వర్గంలో పుట్టామే కానీ బలహీనులం కాదని"స్పష్టంగా పేర్కొంటూ సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలంటే ఐక్యతే ప్రధాన ఆయుధమని హితవు పలికారు. బీసీలు, చేతివ ృత్తులవారు తమ హక్కుల కోసం ఒక్కటిగా నిలబడితే ఎలాంటి అడ్డంకులైనా అధిగమించగలమని ఆయన ధైర్యం నింపారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలు, చేతివ ృత్తుల వారిని ఆదుకునేందుకు ఎప్పుడూ ముందుంటుందని వారి జీవనోపాధులు బలోపేతం కావాలనే లక్ష్యంతో పలు సంక్షేమ-అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ఆధునిక యుగానికి అనుగుణంగా చేతివ ృత్తులను ఆధునీకరించుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణసదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు "మనలోని ఐక్యతే మనకు కొండంత అండ" అంటూ బీసీలు అందరూ పరస్పర ఐక్యతను పెంపొందించు కోవాలని, సంఘటితంగా ఉన్నప్పుడే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరుతాయని అన్నారు. ప్రభుత్వ విధానాలు, రుణ సదుపాయాలు, ఆధునీకరణ పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తే చేతివ ృత్తుల కుటుంబాల్లో స్థిరమైన ఆదాయం,గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సభ మొత్తం కాలంలో ఉత్సాహం ఉరకలెత్తగా, ప్రసంగానికి హాజరైన ప్రజల నుంచి ఘనమైన చప్పట్లు మార్మోగాయి. కార్యక్రమం అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సభలు గ్రామస్థాయిలో మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. మొత్తంగా నాలుగవ రజక ఆకాంక్ష సభప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమంబీసీ, చేతివ ృత్తుల వర్గాల్లో ఆత్మవిశ్వాసం నింపిన విజయవంతమైన సమావేశంగా నిలిచింది.

# అప్పుడే పుట్టిన పాపకు పోలియో చుక్కలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట గ్రామంలో ఒక ప్రవేటు ఆసుపత్రిలో ఇప్పుడే పుట్టిన ఆడ బిడ్డకు కొత్తపేట సచివాలయం-1లో పోలియో చుక్కలు వేయడం జరిగింది పుట్టిన వెంటనే ఎంతో భాద్యత తీసుకుని పాప కుటుంబ సభ్యులు తీసుకురావడంతో ఏఎన్ఎమ్ నాగమణి వెంటనే పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ చంద్రాకుమారి మరియు అంగన్వాడీ కొత్త రామాలయం వీధి టీచర్ సావిత్రి మరియు కళానగర్ టీచర్ విజయలక్ష్మి, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టుల వన సమారాధన

**ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే పంతం**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ తోటల్లో కాకినాడ సిటీ,రూరల్ పాత్రికేయులు ఏడవ వన సమారాధన కార్యక్రమం ఉల్లాసభరితంగా వాతావరణంలో ఘనంగా జరిగింది. వివిధ ఆటలు పాటలతో జర్నలిస్టులు ఉత్సాహంగా గడిపారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మంగా వెంకట శివరామకృష్ణ, డెంకాడ మోహన్‌ల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని జర్నలిస్టులకు శుభాభినందనలు తెలియజేసి మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిగా పని చేస్తూ నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు ఇటువంటి ఆటవీడుపు కార్యక్రమాల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు త్వరలోనే మంజూరు చేయనున్నట్లు వారు తెలిపారు. అనంతరం అతిధులను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ అండ్ రూరల్ పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**ఎమ్మెల్యే స్థాయి పదవి ఇవ్వాలి : బీసీ సంఘం నాయకులు**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ :** కాకినాడ రామారావుపేటలో గల బీసీ సంక్షేమ భవనంలో పాత్రికేయ సమావేశం నిర్వహించి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయాలలో బీసీలందరూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలందరూ కట్టుబడి ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేశామని రూరల్ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి పంతం నానాజీని భారీ మెజార్టీతో నెగ్గించడం జరిగిందని ఆ సందర్భంగా బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు ఎమ్మెల్యే స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చి బీసీలను గౌరవిస్తామని చంద్రబాబునాయుడు చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రూరల్ ఇన్చార్జిగా బీసీలను ప్రకటించాలని అలాగే చైర్మన్ పదవికి అర్హత కలిగిన బీసీలకు డైరెక్టర్ పదవితో సరిపెట్టారని, సివిల్ సప్లైలో డైరెక్టర్‌గా కడలి ఈశ్వరికి ఇచ్చి సరిపెట్టుకున్నారని ఆమెకు బీసీ సామాజిక వర్గం నుంచి ఏదైనా నామినేటెడ్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నాము అని తెలిపారు. అలాగే సిటీ ఎమ్మెల్యే కొండబాబు బీసీల నుండి తెలుగుదేశం పార్టీకి ఎప్పటినుండో పని చేస్తున్నారని సీనియర్ నాయకులు అయినా ఎమ్మెల్యే కొండబాబుకు రాష్ట్ర మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఎన్నికల సమయాలలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని రెండేళ్లు గడుస్తున్న బీసీలకు సముచిత స్థానం ఇవ్వలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. కాకినాడ అర్బన్ రూరల్ నియోజకవర్గం బీసీలకు సముచిత స్థానాలు కల్పించి బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.

# రేపటి పౌరులకు రెండు చుక్కలు.. రక్షణ కవచం.. : పితాని



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** వనేటి బాలలే రేపటి పౌరులు వీరిని పోలియో మహమ్మారి నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జనసేన నాయకులు మాజీ ఎంపిటిసి పితాని వెంకటరాము ఆదివారం కాకినాడ రూరల్ మండల పరిధిలోని తూరంగి గ్రామంలో గ్రామపంచాయతీలో పబ్లిక్ హెల్త్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయుట జరిగినది. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ఒకప్పుడు పోలియో పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎందరో చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి జీవితాంతం అంగవైకల్యంతో నరకయాతన అనుభవించారని గతంలో పడిన ఆ ఇబ్బందులు పునరావ ృతం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పోలియో నిర్మూలనను ఒక నిరంతర యజ్ఞంలా కొనసాగిస్తున్నాయని వైద్యారోగ్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేస్తున్న కృషి అభినందనీయం. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. నాగఫణి బాబు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది డి,మేరీ రత్నం, వి.గోవర్ధన, ఎన్.వెంకటలక్ష్మి, యు.బాలజ్యోతి, కే.ఆదిలక్ష్మి, పంచాయతీ బిల్ కలెక్టర్ తేజ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దాడిశెట్టి రాజావి రాజకీయ పరిపక్వత లేని మాటలు...!



**తుని, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి దాడిశెట్టి రాజాపై జనసైనికులు ఫైర్ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై దాడిశెట్టి రాజా వ్యాఖ్యలను తుని జనసైనికులు తూర్పార బట్టారు. తునిలో ఆదివారం జనసేన రాష్ట్ర ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బుల్లెట్ వాసు, తుని నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు బోనం చినబాబు, దండెం రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అద్దేపల్లి బాలాజీ, డైరెక్టర్స్ బొప్పన రాంబాబు, పాల్నాటి గోపికృష్ణ, తేజ మూర్తుల గిరి స్వామి తదితరులు మాట్లాడుతూ దాడిశెట్టి రాజా రాజకీయ పరిపక్వత లేకుండా మాట్లాడు తున్నారని ఎద్దేవా చేసారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సరి చేసి ప్రజలకు సుపరిపాలన అందించేందుకే పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారే తప్ప అధికార్లను బదిలీ చేయడానికి కాదన్నారు. అధికారుల పని విధానంలో రాజకీయ ప్రమేయం లేకుండా వారికి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కూటమి ప్రభుత్వం కల్పించింది అన్నారు. తానేదో గొప్ప విజయం సాధించినట్టు ఎస్పీని బదిలీ చేయించానని దాడిశెట్టి రాజా గొప్పలు చెప్పుకోవడం ఆపార్టీ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. అధికారులను కీలు బొమ్మలు చేసేలా వైసీపీ నాయకులు బదిలీ అస్త్రాన్ని సంధించే వారని జన సైనికులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, అధికారులను చెప్పు చేతుల్లో పెట్టుకుని అరాచకాలు చేసే ప్రభుత్వం కాదని తుని జన సైనికులు వ్యాఖ్యానించారు.

# చిన్నారుల భవితకు 'రెండు చుక్కలు' రక్ష

**కాకినాడ రూరల్‌లో ఘనంగా పల్స్ పోలియో**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** భావి భారత పౌరులైన చిన్నారులను పోలియో మహమ్మారి నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మాజీ జడ్పీటీసీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం కాకినాడ రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని చీడిగ, ఇంద్రపాలెం, గంగనాపల్లి, స్వామి నగర్ వంటి ప్రాంతాల్లోని ఎస్ఆర్ఎంటీ హెల్త్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పోలియో పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎందరో చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి జీవితాంతం అంగవైకల్యంతో నరకయాతన అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పడిన ఆ ఇబ్బందులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఈ పోలియో నిర్మూలనను ఒక నిరంతర యజ్ఞంలా కొనసాగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావుతో పాటు స్థానిక నాయకులు కొండా వినాయక్, శ్రీరాములు గవర, సూరంపూడి రాజు, దమ్ము నూకరాజు, కర్రి శంకర్, భాస్కర్ నమ్మి, దొడ్డి రాము, కుదుపూడి వీరబాబు, మలిచట్ల వరలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆయన స్ఫూర్తితో పేదలకు సాయం అందిస్తా....

**జననేత జగనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు - రక్త దాన శిబిరం, పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరల పంపిణీ**
**వెల్లువెత్తిన జగనన్న అభిమానులు, నాయకులు : మాజీ ఎంపి మార్గాని భరత్ రామ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇచ్చిన మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు జగన్ అని వైసీపీ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ ను ఆపే శక్తి ఎవరికీ లేదని జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గని భరత్ తెలిపారు. రాజమహేంద్రవరం నగరం లో నేడు వైసీపీ నాయకులు,కార్యకర్తల మధ్య జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.కేక్ కట్ చేసి నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.తమ నాయకుడు జగన్ ఆశయ సాధన కోసం తన వంతు సాయం అందిస్తానని భరత్ ఈ సందర్భంగా ప్రకటించారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయాలు వేల మంది వాలంటీర్లకు జీతాలు లక్షల మంది పేదలకు పెన్షన్లు కోట్ల మందికి ఇళ్ల స్థలాలు , ఇంటింటికి రేషన్ సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రాయితీలు, మెరుగైన ఉచిత వైద్యం ఇలా ఎన్నో సదుపాయాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఒక్క నిరుపేదకు సెంటు స్థలం ఇవ్వని పరిస్థితి గమనించాలని భరత్ అన్నారు. అసలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి గెలిచిన తరువాత మొఖం చాటేస్తున్న కూటమి ప్రభుత్వం... అమ్మ ఒడి, గోరు ముద్ద, రైతు భరోసా, నాడు నేడు, ఇలా ఎన్నో ప్రజల సంక్షేమ పథకాలను ప్రజలకు అంద చేసిన ఘనత మన జగనన్నదే! ప్రతీ పండగ సమయానికి ఆడ పడుచులకు ఏదో పథకం పేరుతో డబ్బు అందచేసిన మన జగనన్న ను 2029 లో తిరిగి గెలిపించుకుని మరల సుస్వరాజ్య స్థాపనకు అందరం కంకణం కడదాము అని భరత్ కోరారు. ధన్వంతరి బ్లడ్ బ్యాంక్ నందు సిటీ యువజన విభాగం అధ్యక్షుడు బిల్డర్ చిన్నా ఆధ్వర్యంలో సుమారు 100 మంది రక్తదానం చేసి జననేత పట్ల తమకున్న ప్రేమను తెలియపరిచారు. కోటగుమ్మం వద్ద ఉమ మరియు వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి



పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జాంపేట వద్ద సుభాని మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోరంపూడి జంక్షన్ వద్ద 40 అడుగుల జన నేత ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన భరత్ అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు మహిళలకు చీరలు భరత్ పంపిణీ చేశారు. అక్కడే పోలియో కేంద్రం వద్ద చిన్నారికి భరత్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో భరత్ తో పాటు మాజీ రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, సిటీ పార్టీ శ్రేణులు,కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు 'ఛాంపియన్' సినిమా

**అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది. - 1948లో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా తీసిన సినిమా**
**మిక్కి జే.మేయరు అద్భుతమైన స్వరాలు అందించారు - గిరగిర పాట అదిరిపోయింది**
**రాజమండ్రి ప్రసాదిత్య మాల్‌లో సందడి చేసిన హీరో రోషన్, హీరోయిన్ అనశ్వర**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఛాంపియన్ సినిమా అందరికీ నచ్చుతుందని యువ హీరో రోషన్ చెప్పారు. సినిమా ప్రమోషన్లో భాగంగా హీరోయిన్ అనశ్వర తో కలిసి రాజమండ్రి ప్రసాదిత్యలో మీడియాతో ముచ్చటించారు.1948 లో భైరానపల్లిలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా తీసిన ఈ సినిమాలో తాను ఫుట్ బాల్ క్రీడాకారుడిగా కొంతసేపు కనిపిస్తానని,ఇది రాజకీయ సినిమా కాదని రోషన్ చెప్పారు. ఈ ఊరులో ఆనాడు మినీ జలియన్ వాలాభాగ్ లాంటి సంఘటన జరిగిందని చెప్పారు.మైకెల్ పాత్రలో నటించానని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. సినిమా చూశాక "ఛాంపియన్" టైటిల్ సరిపోయిందని అంటారని రోషన్ చెప్పారు.వైజయంతి మూవీస్ బ్యానర్ లో నటించడం తన అదృష్టంమని ఇది చాలా పెద్ద సినిమా అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ మిక్కి జే.మేయరు మంచి పాటలు అందించారని ఇప్పటికే గిరగిర పాట పెద్ద హిట్



అయిందని రోషన్ సంతోషం వ్యక్తం చేశారు.హీరోయిన్ అనశ్వర మాట్లాడుతూ తెలుగులో ఛాంపియన్ తెలుగులో తన మొదటి సినిమా అని, ప్రేక్షకులు ఆదరించాలని కోరింది. ఇది విడుదల అయ్యాక ప్రేక్షకుల స్పందన కోసం తాను కూడా ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నానని చెప్పింది. వైజయంతి మూవీస్ వంటి పెద్ద బ్యానర్ లో నటించడం సంతోషంగా ఉందని అనశ్వర చెప్పారు. రాజమండ్రి చాలా బాగుందని ఆమె చెప్పారు. గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ గీతా వెంకటేశ్వరరావు ఛాంపియన్ సినిమా హీరో రోషన్ హీరోయిన్ అనశ్వరకు సాదర స్వాగతం పలికారు.

# జగన్ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచారు

**డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్షేమ రారాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తిలక్‌రోడ్‌లోని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి 39 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వేలకోట్ల కోట్ల రూపాయలు అందించడం ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి నిజమైన సంక్షేమాన్ని అందించారని అన్నారు. విశాఖపట్నంలో అదాని డేటా సెంటర్ నిర్మాణానికి చర్యలు చేపట్టారని అన్నారు. పేద ప్రజలు విద్య, వైద్యం ద్వారా అప్పులు కాకూడదనే సదుద్దేశంతో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. విలేజ్ క్లినిక్లు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ 25 లక్షలకు పెంచిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఓడిపోలేదని ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి ఈవీఎంల ద్వారా ఓడించారని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా గెలిచి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలవాలని, జగనన్న ఆయురారోగ్యాలతో వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కా శ్రీ నగేష్, పోలు విజయ లక్ష్మి, మానే దొరబాబు, ముప్పన ప్రభాకర్ చౌదరి, కుక్క తాతబ్బాయి, బొంత శ్రీహరి, ముప్పన శ్రీను, ఆరిఫ్, హాసీనా, శంకిస భవాని ప్రియా, బాలాజీ రెడ్డి, జంగం సుబ్బారావు, వంకాయల సత్తిబాబు, దుంగా సురేష్, స్వరూప్, గుడాల శ్యాంసుందర్ రావు, దుంగ కుమార్, గారా చంటిబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మార్త లక్ష్మి, మార్త నాగేశ్వరరావు, వైసీపీ న్యాయవాది సాధిక్ హుస్సేన్, సప్పా ఆదినారాయణ, బాల శ్రీధర్, కొమ్మోజు దుర్గారావు, వట్టికూటి కృష్ణవేణి, కుమారి, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి హమీద్ బాషా, ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఇబ్రహీం బాషా, అధికార ప్రతినిధి షట్టర్ బాషా, మార్గాని బుజ్జి, కార్యదర్శి ఎస్ కే మీరావలి,పెద్ద ఎత్తున వివిధ డివిజన్లకు చెందిన మహిళలు, జగనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాల ఘాట్లో "సేవ్ గోదావరి ప్రోగ్రాం"

**ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి.. పర్యావరణాన్ని కాపాడండి"**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కాలేజీలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ అండ్ యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు,ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులతో కలిసి కోటిలింగాల ఘాట్ వద్ద "సేవ్ గోదావరి ప్రోగ్రాం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ అదనపు కమిషనర్ రామలింగేశ్వర రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఈనాడు, ఈటీవీ మరియు వారి బృందం నిర్వహించగా, వారు పూర్తి సహకారం అందించారు.వాలంటీర్లు ఘాట్లోని ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, అవసరం లేని పదార్థాలను సేకరించి పూర్తిగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా "ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి.. పర్యావరణాన్ని కాపాడండి", "గోదావరిని కాపాడండి.. మానవజాతిని కాపాడండి"అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కు చెందిన పీవీఎస్ కృష్ణారావు, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సభ్యులు సుధాకర్ పట్నాయక్, చందన రాజు, సీనియర్ టీమ్ లీడర్లు యూ. చరణ్ మౌళి, సందీప్, టీమ్ లీడర్లు వినయ్, సూర్య, హరి ప్రియ, పల్లవి, ఆదిత్య సిబ్బంది బి.కిరణ్ మరియు ఇతరులు పాల్గొన్నారు. అలాగే డా.జి.వి.ఎస్. నాగేశ్వరరావు, పోలుకొండ సాయి, బి.విమల, డాక్టర్ బివి రమాదేవి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదవాడి కోసం కృషి చేసిన జననేత జగన్

**జగన్ పుట్టిన వేడుకల్లో బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో రక్తదానం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదవాడి కోసం కృషి చేసిన జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా రాజమండ్రి నియోజకవర్గం వైసీపీ యూత్ అధ్యక్షుడు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో ధన్వంతరి బ్లడ్ బ్యాంక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా మాజీ ఎంపీ మార్గానీ భరత్ రామ్, మాజీ చైర్మన్ చందన నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముఖ్య అధితులు చేతుల మీదుగా కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. వ్యక్తలు మాట్లాడుతూ జగన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ, రక్తదానం నిర్వహిస్తున్న బిల్డర్ చిన్న ను వారి మిత్ర బృందాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో 100 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వాసంశెట్టి గంగాధర్, మజ్జి అప్పారావు, సప్పా ఆదినారాయణ, రొక్కం త్రినాద్, కట్టకం చిన్న, 6వ మార్తి లక్ష్మి, అన్నంతలక్ష్మి, కొండా కుమార్, సూర్య, మురళి, విజయ్, కేబుల్ శ్రీను, మత్త వినయ్ కుమార్, పెద్ద ఎత్తున యూత్ రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్రాంజెండర్లకు నిత్యావసర వస్తువులు

# పంపిణీ చేసిన ఏసీ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వయంకృషి కార్ యూనియన్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, ఆంజనేయ కార్ ఏసీ వర్క్స్ గ్యారేజ్ యజమాని కుమార్ పుట్టినరోజును, స్వయంకృషి కార్ యూనియన్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా తన స్నేహితుడు వీయల్పురం చంటి సలహామేరకు క్వారీ మార్కెట్ సింహాచలనగర్ వాంబే గృహాలలో నివాసముంటున్న ట్రాన్సజెండర్లకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏసీ కుమార్ మాట్లాడుతూ తన పుట్టినరోజు మరియు అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఏదైనా మంచి కార్యక్రమం చేయాలనే యోచనలో ఉండగా తన స్నేహితుడు చంటి సమాజంలో ఉనికి లేకుండా ఉన్న ట్రాన్సజెండర్స్ కు ఏదైనా చేయాలనే ఇచ్చిన సలహా మేరకు ట్రాన్సజెండర్స్ పెద్ద సోనీ సంప్రదించగా 150 మంది ట్రాన్సజెండర్స్ ఉన్నారని తెలియచేయగా వారికి అందరికి బియ్యం, కూరగాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ట్రాన్సజెండర్ సోనీ మాట్లాడుతూ సమాజంలో నిరాధారణకు గురైన తమను దాతలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరి, ధనరాజు, మొహిద్దీన్, రవణ, కన్నా తదితరులు పాల్గొన్నారు.

పెరవలి సభను విజయవంతం చేసిన

# అందరికీ కృతజ్ఞతలు : మంత్రి కందుల



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో జరిగిన అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అతి తక్కువ సమయంలో అహర్నిశలు పనిచేసి పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీస్ సిబ్బందికి, స్థానిక ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులు కార్యకర్తలకు, జన సైనికులు, వీర మహిళలకు, మీడియా ప్రతినిధులు, సిబ్బందికి ..మరి ముఖ్యంగా ప్రజానీకానికి మంత్రి కందుల దుర్గేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.అందరి ఉత్సాహం, కేరింతలు, ఈలలతో సభకు నిండుదనం వచ్చిందన్నారు. కార్యక్రమం ఆద్యంతం అదుతేంగా జరిగిందని తెలిపారు. అందరి ప్రోత్సాహం కూటమి ప్రభుత్వంపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని మనసూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏదైనా అసౌకర్యం కలిగితే మన్నిస్తారని ఆశిస్తున్నానన్నారు. ప్రజలందరూ తనకు ఎప్పటికీ ముఖ్యమే.. మీ అభిమానం అండతోనే గెలిచాను.. ఆ గెలుపే తనను ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజాక్షేత్రంలో నిలబెట్టాయన్నారు. ఆ గెలుపే దార్శనికుడైన సీఎం చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో సభ్యుడుగా ఉండడానికి కారణమైంది.. ఆ గెలుపే ఈరోజు పెరవలి లో బహిరంగ సభ ఏర్పాటు కావడానికి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సభకు రావడానికి కారణాలయ్యాయన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో మరింత ఉత్సాహవంతంగా పాల్గొంటారని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడిలాగా పని చేస్తానని మరొకసారి హామీ ఇచ్చారు.. తనపై విశ్వాసం ఉంచి కోరిన వెంటనే ఇంత పెద్ద ప్రాజెక్టుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో ఏర్పాటు చేసినందుకు, మీ విలువైన సమయాన్ని ఉభయ గోదావరి జిల్లాల ప్రజల కోసం కేటాయించినందుకు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. ఉభయ గోదావరి జిల్లాల దశాబ్దాల కలను నెరవేర్చిన డిప్యూటీ సీఎం తమకు దైవంతో సమానమన్నారు.. తమరు ఇచ్చిన ధైర్యం, సూర్తితో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నానని వెల్లడించారు. ఈ క్రమంలో నిడదవోలు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ప్రజలందరికీ భరోసా ఇచ్చారు... ఎక్కడెక్కడ నుండో సభకు తరలివచ్చిన ప్రజానీకానికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమానులకు సభలో మీరంతా చూపించిన మహోన్నత అభిమానానికి మరొకసారి కృతజ్ఞతలు అని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.

# జగన్ ఆయురారోగ్యాలతో ఉండాలని సర్వమత ప్రార్ధనలు

**ఘనంగా మేడపాటి షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజమండ్రి టీటీడీ కళ్యాణమండపం రోడ్డులోని మాజీ ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి స్వగృహం వద్ద ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని కోరుతూ సర్వమత ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేసిన మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడు అని అన్నారు. రాష్ట్రంలో ఒక అన్నగా,ఒక కొడుకు ఒక తండ్రిగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.2017 నుంచి 2024 వరకు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారని అన్నారు. ఇప్పటికే 7 మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తిగా గాక, మరో 10 మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. జగన్ పాలనలో విశాఖపట్నం, రాజమహేంద్రవరం అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. విజన్ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. ఆ భగవంతుడు ఆయనకు మంచి ఆయురారోగ్యాలు ఇచ్చి,కుయుక్తి రాజకీయాల నుంచి ఎదిరించే శక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు పోలియో చుక్కలు వేద్దాం..

# నిండు జీవితాన్ని కాపాడుదాం : బత్తుల





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలు వేసి వారి నిండు జీవితాన్ని కాపాడుదామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల్లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చంటి పిల్లలకు బత్తుల పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు సంయుక్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. చంటి పిల్లలకు వేసే రెండు పోలియో చుక్కలు వారి జీవితంలో పోలియో రాకుండా పూర్తి భరోసా ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టి, రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి తోడ్పడాలన్నారు. మండలంలోని కోటి కేశవరం, కోరుకొండ, దోసకాయలపల్లి పీహెచ్సీలో బత్తుల పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాలు డాక్టర్ జ్ఞానచంద్ర, డాక్టర్ కిల్లి కృష్ణవేణి, డాక్టర్ శిరీష, ఎన్డీఏ నాయకులు ఏపీఆర్ చౌదరి, అడ్డాల శ్రీను, యర్రంశెట్టి పోలారావు, తన్నీరు తాతాజీ,ముక్క రాంబాబు, అడపా సుధీర్, కోర్టు నరేంద్ర, మూడే సింధుదివ్య కామేష్, మార్ని రాము, మార్ని బుజ్జి, కర్రి లక్ష్మీసరోజ గణేష్, బదిరెడ్డి దొర, సుంకర శ్రీను, వైద్య సిబ్బంది ఆశ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మనదే : జగదీష్ దొర



**దేవీ పట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని దేవారం గ్రామ పంచాయితీలోని పోతవరం,దేవారం గ్రామాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శరభవరం, దేవారం ఎంపిటిసి మరియు వైఎస్ఆర్సీపీ యూత్ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పోలియో ఇప్పటికే కొన్ని దేశాలలో ఉంది కాబట్టి అది మళ్ళీ తిరిగి రావచ్చు. మీ పిల్లల సంపూర్ణ రక్షణకు చర్యలు తీసుకోవాలి కావున ప్రతి తల్లి 0 టు 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలందరి నిండు జీవితానికి ప్రతి సారి రెండు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్, తెల్లం కామన్న దొర, తెల్లం అనిల్ కుమార్ దొర, పంచాయితీ గుమస్తా అడబాల పుల్లారావు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# రొంగల ఆధ్వర్యంలో బొడ్డును మర్యాదపూర్వక కలిసి చిరు సత్కారం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు రొంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పశ్చిమగోనగూడెం తెదేపా నాయకులు బొడ్డును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం బూరుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పశ్చిమగోనగూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేశారు. రొంగల ఆధ్వర్యంలో బొడ్డు వెంకటరమణ చౌదరికి పూలమాలలు వేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. బొడ్డు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షపదవి చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొయ్యే సామ్యూల్, బోజంకి శివ, గొర్రెల రమేష్, బత్తి సత్తిబాబు, పప్పల సత్తిబాబు, మేడిశెట్టి శ్రీను, హరి, గోళ్ళ అర్జున్, భూరెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎక్కువగా కనిపించాలని ఆ డైరెక్టర్

# ప్యాడింగ్ చేసుకోమన్నాడు

## హీరోయిన్ సంచలన కామెంట్స్...

సాధారణంగా సినిమాల్లో అవకాశాలు రావడం.. నటిగా గుర్తింపు తెచ్చుకోవడం అంటే అమ్మాయిలకు అంత సులభం కాదు. కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో అవమానాలు, విమర్శలు ఎదుర్కొంటారు. అలాగే చాలా మంది తారలు తమకు ఎదురైన చేదు అనుభవాలను ఇప్పుడిప్పుడే బయటపెడుతున్నారు. తాజాగా ఓ హీరోయిన్ సంచలన కామెంట్స్ చేసింది. భారతీయ సినిమా ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ రాధిక ఆప్టే. విభిన్న కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటూ తనదైన నటనతో కట్టిపడేసింది. తెలుగు, హిందీ, తమిళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇప్పుడు మాత ృత్వాన్ని ఆస్వాదిస్తుంది. కొన్నాళ్ల క్రితం పండంటి బిడ్డకు జన్మనిచ్చిన రాధిక.. సినిమాలకు దూరంగా ఉంటుంది. ఇటీవలే ఆమె కథానాయికగా నటించిన సాలి మొహబ్బత్ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధిక.. తన కెరీర్ మొదట్లో ఎదురైన పరిస్థితుల గురించి చెప్పుకొచ్చింది. సౌత్ ఇండస్ట్రీలో ఓ సినిమా చేస్తున్న సమయంలో డైరెక్టర్ ప్యాడింగ్ చేసుకోమని చెప్పారని తెలిపింది. ఎక్కువగా కనిపించేలా చేయాలని .. అందుకే ప్యాడింగ్ చేసుకోమన్నారని.. అప్పుడు తనకు చాలా ఇబ్బందిగా అనిపించిందని తెలిపింది. "సౌత్ ఇండియాలోని ప్రతి ఇండస్ట్రీ నుంచి అదుతేమైన సినిమాలు వస్తున్నాయి. నేను దక్షిణాదిలో కొన్ని సినిమాలు చేశాను. ఆ మూవీ షూటింగ్ సమయంలో కఠినమైన పరిస్థితులు ఎదుర్కొన్నాను. ఆ మూవీ షూటింగ్ సెట్ లో నేను ఒక్క అమ్మాయినే ఉన్నాను. బ్రెస్ట్ పెద్దగా కనిపించేందుకు ప్యాడింగ్ చేయాలని అన్నారు. తప్పక ఒప్పుకున్నాను. అయినా ఇంకా ప్యాడింగ్ చేయాలని అన్నారు. వెంటనే నేను కుదరదు అని చెప్పాను. అప్పుడు నాకు మేనేజర్ లేదు. ఒక్కదాన్నే అమ్మాయిని" అంటూ చెప్పుకొచ్చింది. రాధిక ఆప్టే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఆమె పలు చిత్రాల్లో నటించింది. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేసింది. అలాగే తన శరీరం, బరువు హెచ్చుతగ్గులు, ఇండస్ట్రీలో ఒత్తిళ్ల గురించి అనేక విషయాలు బయటపెట్టింది.

సినీ వాయిస్ CINEMA

# చిన్న కథ కాదురా ఇది..!

## ఈ క్రేజీ బ్యూటీని గుర్తుపట్టారా.? అందంలో అప్సరస ఆమె..



అప్పుడు బాలనటులుగా సిల్వర్ స్క్రీన్‌పై ఓ వెలుగు వెలిగిన నటీనటులు ఎందరో ఇప్పుడు హీరోలు, హీరోయిన్లుగా మారిపోయి.. వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఈ ఫోటోలోని చిన్నారిని గుర్తుపట్టారా.? రణ్‌బీర్ కపూర్, మహేష్ బాబులాంటి స్టార్ హీరోలతో ఫోటోలు దిగిన ఈ చిన్నది. టాలీవుడ్‌లో కొత్త కొత్త అందాలు ప్రేక్షకులను పలకరిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది ముద్దుగుమ్మలు తమ అందాలతో ఆకట్టుకుంటున్నారు. ఇప్పుడు ఈ బ్యూటీ కూడా తన అందంతో కుర్రాళ్లను కట్టిపడేస్తుంది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసింది ఇప్పుడు హీరోయిన్ గా మారి అందాలతో కవ్విస్తుంది. ఇండస్ట్రీలో చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు ఇప్పుడు హీరోలుగా హీరోయిన్స్ గా మారిపోయారు. తేజ సజ్జా, కావ్య కళ్యాణ్ రామ్, ఆకాష్ పూరి, బాంధవి శ్రీధర్, ప్రీతీ అన్సారి, గౌరీ కిషన్.. ఇలా చెప్పుకుంటూపోతే చాలామంది ఉన్నారు. ఇక ఆ కోవకు చెందింది ఈ అందాల భామ.. ఆమెను ఇప్పుడు అస్సలు గుర్తుపట్టలేరు గురూ.. పై ఫొటోలో రణబీర్ కపూర్ తో ఉన్న బ్యూటీ మరెవరో కాదు.. చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఆ బ్యూటీ.. రీసెంట్ గా ఓ బ్లాక్ బస్టర్ హిట్ కూడా అందుకుంది. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం ఆమె సొంతం.. ఇప్పటికే కుర్రాళ్ళ గుండెల్లో గూడు కట్టుకుంది ఈ చిన్నది. సోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఆమె యంగ్ బ్యూటీ రమ్య పసుపులేటి. హుషారు సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది ఈ వయ్యారి. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుంది. అందం అభినయం ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో సినిమాల్లోకి అడుగుపెట్టింది. టిక్ టాక్ వీడియోలు, ఇన్ స్టా గ్రామ్ రీల్స్ ద్వారా ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. హుషారు, ఫస్ట్ ర్యాంక్ రాజు, మైల్స్ ఆఫ్ లవ్, కమిట్‌మెంట్, మారుతి నగర్ సుబ్రమణ్యం అనే సినిమాలు చేసింది. ఈ చిన్నది ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమాలో నటిస్తుంది. ఈ మూవీలో చిరంజీవి చెల్లెలిగా కనిపించనుందని తెలుస్తోంది. కాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే రమ్య తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోలు కుర్రాళ్లను కవ్విస్తున్నాయి.

క్రీడా వాయిస్

# వైజాగ్‌లో టాస్ గెలిచిన భారత్..

## అందరికీ చూపు లేడీ కోహ్లీపైనే...



విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా భారత్ వర్సెస్ శ్రీలంక మహిళల జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నేడు ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా భారత్ వర్సెస్ శ్రీలంక మహిళల జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నేడు ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది.

**ప్రపంచ కప్ విజయం తర్వాత తొలి సిరీస్:**

గత నెలలో జరిగిన వన్డే ప్రపంచ కప్‌లో చారిత్రాత్మక విజయాన్ని అందుకున్న తర్వాత టీమిండియా ఆడుతున్న తొలి అంతర్జాతీయ సిరీస్ ఇదే. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ కోసం బలమైన జట్టును సిద్ధం చేసే క్రమంలో ఈ సిరీస్ భారత్‌కు ఎంతో కీలకం.

**యువతకు పెద్దపీట..**

ఈ సిరీస్ ద్వారా 17 ఏళ్ల బ్యాటర్ జి. కమలిని, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ వైష?వి శర్మలను భారత జట్టులోకి ఆహ్వానించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా యువ క్రీడాకారిణులకు మరిన్ని అవకాశాలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

**స్మృతి మంధానపై కళ్లు..**

వివాహం తర్వాత మైదానంలోకి అడుగుపెడుతున్న స్టార్ బ్యాటర్ స్మృతి మంధానపై అందరి దృష్టి నెలకొంది. వన్డే ప్రపంచ కప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన ఆమె, అదే జోరును టీ20ల్లోనూ కొనసాగించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

**శ్రీలంక సవాల్..**

చమరి ఆటపట్టు నేత ృత్వంలోని శ్రీలంక జట్టును తక్కువ అంచనా వేయలేం. ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చగల ఆటపట్టు, భారత బౌలర్లకు సవాల్‌గా మారే అవకాశం ఉంది.

**వాతావరణం, పిచ్..**

విశాఖలోని పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని అంచనా. అయితే రాత్రి సమయంలో మంచు ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, ఛేజింగ్ సులభమవుతుందనే ఉద్దేశంతో హర్మన్ బౌలింగ్ వైపు మొగ్గు చూపారు.

**జట్ల వివరాలు..**

శ్రీలంక మహిళలు: విష్మి గుణరత్నే, చమరి అతపత్తు(సి), హాసిని పెరీరా, హర్షిత సమరవిక్రమ, నీలాక్షి డి సిల్వా, కౌషని నుత్యంగన, కవిషా దిల్హారి, మల్కి మదార, ఇనోకా రణవీర, కావ్య కావింది, శశిని గిమ్హనై

భారత మహిళలు : స్మ ృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (సి), రిచా ఘోష్ , దీప్తి శర్మ, అమంజోత్ కౌర్, అరుంధతి రెడ్డి, వైష?వి శర్మ, క్రాంతి గౌడ్, శ్రీ చరణి. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి రెండు మ్యాచ్‌లు విశాఖపట్నంలో, తదుపరి మూడు మ్యాచ్‌లు తిరువనంతపురంలో జరగనున్నాయి.

# పాక్ బౌలర్ ఓవర్ యాక్షన్..

## దిమ్మతిరిగే కౌంటరిచ్చిన వైభవ్ సూర్యవంశీ..




మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టులో సమీర్ మిన్హాస్ (172 పరుగులు) అదుతే సెంచరీతో రాణించడంతో ఆ జట్టు 347 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో వైభవ్ సూర్యవంశీ అవుటైన తర్వాత భారత బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. టీమిండియా కేవలం 156 పరుగులకే ఆలౌట్ కావడంతో, పాకిస్థాన్ 191 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. దుబాయ్‌లో జరిగిన అండర్-19 ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్వేగాల మధ్య సాగింది. ఈ హై-వోల్టేజ్ పోరులో భారత సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ, పాకిస్థాన్ పేసర్ అలీ రజా మధ్య జరిగిన మైదాన పోరు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**ఏం జరిగిందంటే?**

పాకిస్థాన్ నిర్దేశించిన 348 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత్ ఇన్నింగ్స్ ఆరంభించినప్పుడు, 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ధాటిగా ఆడాడు. ఎదుర్కొన్న మొదటి 9 బంతుల్లోనే 24 పరుగులు చేసి మంచి ఊపు మీద కనిపించాడు. అయితే, అలీ రజా వేసిన ఒక షార్ట్ పిచ్ బంతిని పంచ్ చేయబోయి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.

**రజా అతి.. వైభవ్ రియాక్షన్..**

వైభవ్ అవుటైన వెంటనే అలీ రజా అతడికి చాలా కోపంగా 'సెండ్ ఆఫ్' ఇచ్చాడు. క్రీజు వదిలి వెళ్తున్న వైభవ్‌ను ఉద్దేశించి రజా ఏదో వ్యాఖ్యలు చేశాడు. సాధారణంగా సైలెంట్‌గా ఉండే వైభవ్, ఈసారి వెనక్కి తగ్గలేదు. పాక్ ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు. ఆ సమయంలో వైభవ్ తన షూ వైపు వేలు చూపిస్తూ (షూ కింద ఉంటారు అన్నట్లుగా) సైగలు చేస్తూ కౌంటర్ ఇచ్చాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

**భారీ తేడాతో భారత్ ఓటమి..**

మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టులో సమీర్ మిన్హాస్ (172 పరుగులు) అదుతే సెంచరీతో రాణించడంతో ఆ జట్టు 347 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో వైభవ్ సూర్యవంశీ అవుటైన తర్వాత భారత బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. టీమిండియా కేవలం 156 పరుగులకే ఆలౌట్ కావడంతో, పాకిస్థాన్ 191 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

భారత జట్టు ఓడిపోయినప్పటికీ, మైదానంలో స్లెడ్జింగ్‌కు దిగిన ప్రత్యర్థి ఆటగాళ్లకు వైభవ్ ఇచ్చిన సమాధానంపై భారత అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com